ప్రజాశక్తి

శుక్రవారం 5 సెప్టెంబర్ 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

విశాఖకు ప్రముఖుల తాకిడి

- రాడిషన్ బ్లూ, నోవాటెల్‌లో వేర్వేరుగా వర్క్‌షాప్‌లు
- హైకోర్టు చీఫ్ జస్టిస్, సుప్రీం కోర్టు జడ్జి సహా న్యాయకోవిదుల హాజరు
- నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్స్‌కు సిఎం చంద్రబాబు రాక

న్యాయమూర్తులకు స్వాగతం పలుకుతున్న జిల్లా అధికారులు

ప్రజాశక్తి -గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ నగరానికి ప్రముఖుల తాకిడి నానాటికీ పెరుగుతోంది. ఇటీవలే మూడు రోజుల పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ వివిధ కార్యక్రమాల్లో పాల్గొని వారం రోజులు కాకముందే ఇంకో కార్యక్రమానికి విశాఖ వేదికగా మారింది. 5వ తేదీ శుక్రవారం ఉదయం 9గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు రుషికొండలోని రాడిషన్ బ్లూకు విచ్చేస్తున్నారు. అసియన్ సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ నేషనల్ కాన్ఫరెన్స్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. తాడేపల్లి నుంచి శుక్రవారం ఉదయం నేరుగా రుషికొండ హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. ఆ తర్వాత రాడిషన్ బ్లూ హోటల్‌కు హాజరవుతారు. విశాఖ నగరం ప్రముఖుల తాకిడితో బిజీబిజీగా మారిపోతోంది. ప్రముఖమైన జాతీయ, అంతర్జాతీయ సదస్సులకు ఎప్పుడు మాదిరిగానే వేదికైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు 11గంటల తర్వాత తిరిగి తాడేపల్లికి

మిగతా 2లో..

ఐఎఫ్ఆర్ -2026 నిర్వహణకు సన్నద్ధం

జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : వచ్చే ఏడాది ఫిబ్రవరి 15 నుంచి 20వ తేదీ మధ్యలో జరగనున్న ఐఎఫ్ఆర్ (ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ) - 2026 నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని, ఇప్పటి నుంచే సంబంధిత పనులను పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. కలెక్టరేట్ మీటింగు హాలులో ఐఎఫ్ఆర్ సమన్వయ కమిటీ సభ్యులైన పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, డిసిపి అజిత, కమాండర్ వైకె.కిశోర్, వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల ప్రతినిధులతో గురువారం జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 15 - 20వ తేదీ వరకు ఐఎఫ్ఆర్‌తో పాటు, మిలాన్ వేడుకలు కూడా జరుగుతాయని, దానికి సంబంధించిన ఏర్పాట్లు కూడా చేసుకోవాలని సూచించారు. రాష్ట్రపతి, దేశ ప్రధాని, ఇతర ప్రముఖులతో పాటు, సుమారు 135 దేశాల నుంచి ప్రతినిధులు ఐఎఫ్ఆర్ వేడుకల్లో భాగస్వామ్యం అవుతారని, అందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. ఎన్‌హెచ్ఎఐ, గెయిల్, హెచ్‌పిసిఎల్ తదితర సంస్థల ఆధ్వర్యాన చేపట్టిన అభివృద్ధి పనులను నవంబర్ రెండో వారంలోపు పూర్తిచేయాలని నిర్దేశించారు. రోడ్లు, డ్రెయిన్లు, కాలువల ఆధునీకరణ, ప్రస్తుతం పోర్టు రోడ్డులో మారుతీ జంక్షన్ వద్ద చేపడుతున్న వంతెన, కల్వర్టుల పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఆయల్, గ్యాస్ పైప్ లైన్ల మార్పులు, కేబుళ్ల మార్పు, ఇతర ప్రక్రియలను ప్రణాళికాయుతంగా చేపట్టాలని చెప్పారు. భద్రతాపరమైన చర్యలు పకడ్బందీగా ఉండాలని, కేంద్ర సంస్థల ప్రతినిధులు, పోలీసులతో సమన్వయం చేసుకోవాలని, ఎలాంటి లోపాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని సిపి పేర్కొన్నారు. సమావేశంలో ఇండియన్ నేవీ, పోలీసు, ఎన్‌హెచ్ఎఐ, గెయిల్, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్ ప్రతినిధులతో పాటు, జిల్లా అధికారులు ఆదిశేషు, లక్ష్మణరావు, ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్ఆర్‌పై చర్చిస్తున్న జిల్లా అధికారులు

యూరియా కోసం రైతుల అగచాట్లు

దేవరాపల్లి మండలం కలిగట్లలో యూరియా కోసం నిరీక్షిస్తున్న రైతులు

వార్తలు లోపలి పేజీల్లో..

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

విద్యాశాఖ ఉన్నతాధికారులకు, తోటి ఉపాధ్యాయులకు, తోటి సిబ్బందికి మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఉపాధ్యాయదినోత్సవ శుభాకాంక్షలు

ZPHS Girls School గచ్చపువీధి మరియు సిబ్బంది

గవర్నమెంట్ హైస్కూల్ గచ్చపువీధి, మరియు సిబ్బంది

మోడల్ ప్రైమరీ స్కూల్ శివపురం మరియు సిబ్బంది

ZPHS School తురకబడి మరియు సిబ్బంది

ZPHS School మెయిన్, నర్సీపట్నం మరియు సిబ్బంది

ZPHS School బలిఘట్టం (బి.సి.కాలనీ) మరియు సిబ్బంది

ZPHS School (Girls) వేములపూడి మరియు సిబ్బంది

ZPHS School చెట్టుపల్లి మరియు సిబ్బంది

ZPHS School గబ్బాడ మరియు సిబ్బంది

ZPHS School వేములపూడి మరియు సిబ్బంది

ZPHS School పెదబొడ్డేపల్లి మరియు సిబ్బంది

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల శివపురం మరియు సిబ్బంది

BP School గచ్చపువీధి మరియు సిబ్బంది

MP School తురకబడి మరియు సిబ్బంది

MPP School (E.M) ఎస్.సి.కాలనీ మరియు సిబ్బంది

MPP School బి.సి.కాలనీ మరియు సిబ్బంది

MPP School గురంధరపాలెం మరియు సిబ్బంది

MPP School నగరం మరియు సిబ్బంది

MPP School బలిఘట్టం (ఎస్.సి.కాలనీ) మరియు సిబ్బంది

MPP School బలిఘట్టం (మెయిన్) మరియు సిబ్బంది

MPP School కొత్త బైపురెడ్డిపాలెం మరియు సిబ్బంది

MPP School కృష్ణాపురం మరియు సిబ్బంది

MPP School మెండికండి మరియు సిబ్బంది

MPP School మెట్టపాలెం మరియు సిబ్బంది

BP School అప్పన్నపాలెం మరియు సిబ్బంది

BP School అమలాపురం మరియు సిబ్బంది

MPP School యరకన్నపాలెం మరియు సిబ్బంది

MPP School బంగారయ్యపేట మరియు సిబ్బంది

మోడల్ ప్రైమరీ స్కూల్ వేములపూడి మరియు సిబ్బంది

MPUP School ధర్మసాగరం మరియు సిబ్బంది

MPUP School గబ్బాడ మరియు సిబ్బంది

MPUP School (మోడల్ ప్రైమరీ) నీలంపేట మరియు సిబ్బంది

MPP School జోగినాధునిపాలెం మరియు సిబ్బంది

MPP School పెదబొడ్డేపల్లి, మరియు సిబ్బంది

MPP School చెట్టుపల్లి మరియు సిబ్బంది

MPP School చెట్టుపల్లి (ఎస్.సి.కాలనీ) మరియు సిబ్బంది

MPP School ఒ.ఎల్.పురం మరియు సిబ్బంది

నర్సీపట్నం మండలం, అనకాపల్లి జిల్లా.

ఉపాధ్యాయ మిత్రులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

UTF

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

విశాఖపట్నం జిల్లా కమిటీ

ఎసిబికి చిక్కిన విఆర్ఒ

వార్త 5లో..

విశాఖ ఉక్కును పరిరక్షించుకుంటాం

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

వార్త 4లో..

సమస్యలపై యుజిడి కార్మికుల నిరసన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జివిఎంసిలో పనిచేస్తున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ (యుజిడి) కార్మికులు 13 మందికి జిఒ 36 ప్రకారం జీతాలు చెల్లించాలని జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు టి.నూకరాజు డిమాండ్ చేశారు. చనిపోయిన యుజిడి కార్మికులకు ఎక్స్‌గ్రేషియో, 300 మందికి 10నెలలు ఎరియర్స్, కాంట్రాక్టు జట్టింగ్ వెహికిల్ కార్మికులకు 36 జిఒ ప్రకారం జీతాలు ఇప్పించాలని కోరుతూ గురువారం టిఎస్ఆర్ కాంప్లెక్స్ వాటర్ వర్క్స్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీలో పనిచేస్తున్న 315 మందిలో 13 మందికి జిఒ 36 ప్రకారం జీతాలు ఇంతవరకు చెల్లించలేదన్నారు. అత్యంత ప్రమాదకరమైన పనులు చేసే అండర్ గ్రౌండ్ డ్రెయినేజీలో దిగి రెండు చేతులతో మలినాలను తొలగిస్తున్న యుజిడి కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియోకు సంబంధించి రూ.5 లక్షల నుండి రూ.30 లక్షలు వరకు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా, చెల్లించకుండా అధికారులు ఫైల్ పంపించకుండా జాప్యం చేయటం వల్ల ఇప్పటి వరకు ఏ ఒక్కరికీ చెల్లించలేదని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీలో కాంట్రాక్టర్ల వద్ద జట్టింగ్ వెహికిల్‌పై పనిచేసిన కార్మికులకు రూ.12 వేల నుండి రూ.15వేలు మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. పిఎఫ్, ఇఎస్ఐలు కూడా అమలు చేయటంలేదన్నారు. యుజిడి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇ.ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సతీష్, మహేష్, సింహాచలం, సాయి, దుర్గారావు, సన్నిబాబు, సీతమ్మ, నాయుడు, కోటి, విజయ్, రాజేష్, లక్ష్మి, చిన్నమ్మలు, ఏసు, మహేష్, అంజి, నరేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జివిఎంసి ప్రధాన ఇంజినీర్‌ను కలిసి వినతిపత్రం అందించారు.

నిరసన తెలుపుతున్న యుజిడి కార్మికులు

మొదటి పేజీ తరువాయి..

విశాఖకు ప్రముఖుల తాకిడి

వెళ్లనున్నారు.

దామోదరం సంజీవయ్య లా యూనివర్సిటీ (డిఎస్ఎన్ఎల్‌యు) ఆధ్వర్యాన న్యాయ కోవిదుల సదస్సు శుక్రవారం ఉదయం 11 గంటలకు నోవాటెల్‌లో ప్రారంభం కానుంది. డిఎస్ఎన్ఎల్‌యుకు సంబంధించిన ఈ కంబైన్డ్ కాన్వొకేషన్‌కు రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్, డిఎస్ఎన్ఎల్‌యు గౌరవ చాన్సలర్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ అధ్యక్షత వహిస్తారు. ఈ కాన్ఫరెన్స్‌కు సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని కాన్వొకేషన్ అడ్రస్ చేయనున్నారు. డిఎస్ఎన్ఎల్‌యు మాజీ ఛాన్సలర్, సుప్రీం కోర్టు జడ్జి జస్టిస్ జెకె.మహేశ్వరి, మరో గౌరవ అతిథిగా సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పి.శ్రీనరసింహ హాజరవుతున్నారు. ఈ మేరకు డిఎస్ఎన్ఎల్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.సూర్య ప్రకాశరావు, రిజిస్ట్రార్ ఇన్చార్జి డాక్టర్ విశ్వచంద్రనాద్ మాదాస్ ఇతర సిబ్బంది ఈ కాన్వొకేషన్ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

విశాఖకు 11న చంద్రబాబు?

విశాఖ నగరానికి ఈనెల 11న ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన కూడా ఖరారైనట్లు తెలుస్తోంది. విశాఖలో జరిగే సమ్మిట్‌లో పాల్గొననున్నారు.

రవి కిరణ్‌కు వైద్య ఖర్చులు ఇవ్వాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : బర్గర్ కింగ్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల ప్రమాదంలో గాయపడ్డ ఎం.రవికిరణ్‌కు పూర్తి వైద్య ఖర్చులు, రెస్టు తీసుకునే దానికి నష్టపరిహారం సిగ్వీ, జొమాటా యాజమాన్యం చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద ఉన్న బర్గర్ కింగ్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా గిగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు బి.జగన్ మాట్లాడుతూ, జులై 18వ తేదీన స్విగ్గీ రైడర్ ఎం.రవికిరణ్ ఆశీల్‌మెట్ట వద్ద ఉన్న బర్గర్ కింగ్ హోటల్‌లో ఆర్డర్ వచ్చిందని, ఆ ఆర్డర్ తీసుకోవడానికి రాత్రి 1 గంట సమయంలో వెళ్లగా మెట్లు సరిగా లేకపోవడం, ఒకేసారి అందరికీ ఫుడ్ రెడీ అయ్యిందని మెసెజ్ పంపించడంతో అక్కడ ఎం.రవికిరణ్ పడిపోయాడని తెలిపారు. ప్రమాదం జరిగిన చోట, కనీసం లైట్ కూడా లేకపోవడంతో తలలో రక్తం గడ్డకట్టిందన్నారు. 45 రోజులుగా వైద్యం చేయించుకుంటూ రెస్ట్‌లో ఉన్నారని తెలిపారు. రూ. 30 వేలకు పైగా మందులకు ఖర్చయిందన్నారు. ఆ రైడర్‌కు వెంటనే వైద్యానికి అయ్యే ఖర్చును, విశ్రాంతి తీసుకున్న సమయానికి పరిహారం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. దెబ్బతగిలిన రోజే స్విగ్గీ యాజమాన్యానికి, బర్గర్‌కింగ్ యాజమాన్యానికి తెలియజేసినా నేటి వరకు కనీసం ఆ రైడర్‌తో మాట్లాడలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ రోజు మెమోరాండం ఇవ్వడానికి వెళ్తే కనీసం తీసుకోలేదని, దీంతో షాప్‌కు అంటించినట్లు తెలిపారు. అనంతరం త్రీ టౌన్ సిఐకి, సిపికి ఫిర్యాదు చేశారు. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.మణి, నాయకులు కె.మహేష్, శ్రీనివాస్, కృష్ణ, నాని, ఉదయ్, రమేష్ పాల్గొన్నారు.

నేటి నుంచి వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : బీచ్ రోడ్డులోని ఎంజిఎం మైదానంలో శుక్రవారం నుంచి ఆదివారం వరకు వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ తెలిపారు. పర్యాటక శాఖ, హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యాన ఈ నెల 5, 6, 7 తేదీల్లో ఈ వంటల వేడుక జరుగుతుందని, ప్రముఖ స్టార్ హోటళ్ల భాగస్వామ్యం అవుతున్నాయని, 40 వరకు స్టాళ్ల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రామాణికమైన ఆంధ్రా రుచులు, ప్రపంచ వంటకాలు, సిగ్నేచర్ వంటకాల మిశ్రమాలతో కూడిన రకరకాల వంటకాలు సరసమైన ధరలకు అందుబాటులో ఉంటాయన్నారు. జాతీయ, అంతర్జాతీయ వంటకాలు, గోదావరి రుచులతో కూడిన ప్రత్యేకమైన భోజనాలు, ఆర్గానిక్ వంటకాలకు సంబంధించిన స్టాళ్లను కూడా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ప్రతి రోజూ సాయంత్రం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ఫుడ్ ఫెస్టివల్ జరుగుతుందని, దీనిలో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. ప్రవేశం ఉచితమని, మూడు రోజుల పాటు జరిగే ఈ వంటకాల వేడుకల్లో అందరూ భాగస్వామ్యమై విజయవంతం చేయాలని కోరారు.

ఇగ్నోలో బిఎస్‌సి నర్సింగ్ అడ్మిషన్ల కౌన్సిలింగ్

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ: ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) 2025 విద్యాసంవత్సరానికి బిఎస్‌సి నర్సింగ్ కోర్సులో ప్రవేశాలకు గురువారం ఇగ్నో ప్రాంతీయ కేంద్రం ఆవరణలో కౌన్సెలింగు నిర్వహించారు. ఇగ్నో ప్రాంతీయ కేంద్రం సీనియర్ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు నేతృత్వం వహించారు. ఇగ్నో అదనపు సంచాలకులు, డాక్టర్ ఇ.కృష్ణారావు, విశాఖపట్నం కెజిహెచ్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎం.సత్యవల్లి, హాజరయ్యారు. డిప్లమో, పీజీ డిప్లమో, డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలు ఈ నెల 15వ తేదీ వరకు లభిస్తాయి. వివరాలకు https://ignouad-mission.samarth.edu.in వెబ్‌సైట్ పరిశీలించాలని ధర్మారావు తెలిపారు.

ఉద్యోగులు, పెన్షనర్ల బకాయిలు చెల్లింపులపై దృష్టి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు, పెన్షనర్ల ఆర్థిక, ఆర్థికేతర సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం వెంటనేచర్యలు చేపట్టాలని ఎపి జెఎసి అమరావతి చైర్మన్ టివి.ఫణి పేర్రాజు డిమాండ్ చేశారు. జెఎసి విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యాన కలెక్టర్ కార్యాలయంలోని రెవెన్యూ భవనంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి, పెన్షనర్ బాకీల వివరాలు సిఎఫ్ఎంఎస్, పే స్లిప్పుల్లో వెంటనే చూపించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల ముందు కూటమి నాయకులు ఇచ్చిన హామీ ప్రకారం ఐఆర్ ప్రకటించాలని, 12వ పిఆర్‌సి కమిషన్ నియమించాలని, పెండింగ్ డిఎలు, 11వ పిఆర్‌సి బకాయిలు విడుదల చేయాలి డిమాండ్ చేశారు.

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు సీనియారిటీ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని, కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మేనిఫెస్టోలో ఇచ్చినట్లుగా సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, మున్సిపల్, కార్పొరేషన్ ఉద్యోగులకు సర్వీస్ రూల్స్‌ను పొందుపర్చాలని కోరారు. రూ.10 వేల లోపు పెన్షన్ పొందుతున్న ఆర్‌టిసి, రెవెన్యూ డిపార్టుమెంటుల వారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని, మహిళా ఉద్యోగులకు రెండు సంవత్సరాల చైల్డ్ కేర్ లీవ్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించకపోతే మూడునెలలో జరగబోవు జెఎసి రాష్ట్ర కార్యవర్గంలో భవిష్యత్తు కార్యచరణ నిర్ణయిస్తామని తెలిపారు. సమావేశంలో జెఎసి జిల్లా చైర్మన్ సత్తి నాగేశ్వరరావురెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, నాయకులు జి.కిషోర్‌కుమార్, బి.రాజేష్‌కుమార్, వై.చరణ్ కుమార్, అసరి దేవీప్రసాద్, ఎం.శంకరరావు, బి.అశోక్, కె.లక్ష్మారెడ్డి, వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సురవరం సుధాకర్‌రెడ్డి అజాతశత్రువు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : సిపిఐ జాతీయ పూర్వ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి అజాతశత్రువు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. అల్లిపురంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో సురవరం సుధాకర్‌రెడ్డి సంతాప సభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుధాకర్‌రెడ్డి పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసేవారని, వివాదరహితుడిగా పేరు తెచ్చుకున్నారని తెలిపారు. కర్నూలు నుండి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి ఢిల్లీ స్థాయికి ఎదిగారన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం పునరేకీకరణ జరగాలని ఆయన ఆకాంక్షించారని తెలిపారు. దేశంలో మతోన్మాద రాజకీయాలు విజృంభిస్తున్నాయని,ఈ పరిస్థితుల్లో సుధాకర్ రెడ్డి మృతి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.

మాజీ ఎమ్మెల్యే మానం ఆంజనేయులు మాట్లాడుతూ, సుధాకర్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని వివరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.రహిమాన్ అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో నాయకులు జెవి.సత్యనారాయణమూర్తి, సిహెచ్ రాఘవేంద్రరావు, ఎజె.స్టాలిన్, ఆర్‌కెఎస్‌వి.కుమార్, కత్తి పద్మ, ఎస్.గోవిందరాజులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

జివిఎంసి స్థాయీ సంఘంలో అభివృద్ధి పనులకు ఆమోదం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి స్థాయీ సంఘ సమావేశంలో పలు అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదం తెలిపారని నగర మేయర్, స్థాయి సంఘం చైర్మన్ పీలా శ్రీనివాసరావు తెలిపారు. జివిఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ కేతన్ గార్గ్‌తో కలిసి గురువారం స్థాయీ సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, స్థాయి సంఘం సమావేశంలో 198 అంశాలు పొందుపరచగా, సభ్యులు చర్చించిన పిదప 194 అంశాలు ఆమోదించగా 4 అంశాలు వాయిదా వేసినట్లు తెలిపారు. రెవెన్యూ విభాగానికి సంబంధించి ఆశీల వసూళ్ళ, షాప్ రూముల అద్దె పొడిగింపులు, ప్రజా ఆరోగ్య విభాగం, నీటి సరఫరా, ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులకు, ఉద్యోగుల సర్వీస్ అంశాలను కూడా ఆమోదించినట్లు వివరించారు.

తగరపువలసలో ఆర్‌టిసి కాంప్లెక్స్‌ను పూర్తిచేయాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : తగరపువలసలో ఆర్‌టిసి కాంప్లెక్స్ నిర్మాణం కాంప్లెక్స్ నిర్మాణం పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సిపిఐ నాయకులు గురువారం జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం సహాయ మేనేజర్ సిహెచ్.పద్మావతికి వినతి పత్రం అందించారు.

IN THE HONOURABLE COURT OF THE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.A 136/2024 IN O.S. No. 1595/2021

Between:
Mr. Kannuri Venkateswarlu
... Petitioner/Plaintiff
And:
Smt. Bandaru Bharathi & Others
... Respondents / Defendants
To
PROPOSED 3rd DEFENDANT:
(3). Mr. B.V.S.D Prasad,
S/o. Late B V Ramana, Occupation: Business, residing at Flat No. F-1,
Satyachandra Vasista Residency,
(Ravi Constructions - Group House),
2nd Lane, Behind PM Palem,
Police Station, P.M. Palem,
Visakhapatnam-530 041

NOTICE

Please take notice that the Honourable Court was pleased to order notice to you in the above I.A 136/2024 IN O.S.No. 1595/2021 through publication. Therefore, you are hereby called upon to appear before the Hon'ble Court at **10.30 A.M., on 15-09-2025;** personally/through an Advocate. If you fails to appear before the Hon'ble Court on that day the matter will be heard in your absence and necessary orders will be passed.

Sri. PALAVALASA RAMBABU
Advocate,
Dwarakanagar,
Visakhapatnam-16.
Mobile:- 9848202060
Visakhapatnam
Dt. 04-09-2025

IN THE HON'BLE COURT OF THE X ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT: ANAKAPALLI
M.O.P. 254/2023

Between:
Janapareddy Prabhavathi & 3 others
...Petitioners
And:
Boniga Nethaji & 2 others
...Respondents

NOTICE

To,
R-1: Boniga Nethaji,
S/o. Siva Sankar, Hindu,
aged 22 years, R/at D.No.5-135/1,
Chandrapalem, Madhurawada,
Visakhapatnam-48.
(Driver of Car bearing
Reg. No. AP 31 DT 0133)

Please take notice that the above named petitioners filed the above M.O.P. against you and owner and Insurance Company and claiming compensation of Rs.70,00,000/- (Rupees: Seventy Lakhs only) for the death of deceased Janapareddy Pothiraju Naidu in a motor accident on 22-09-2022 at about 8:30 hrs at Madhurawada Junction, Atchuta puram and the matter coming for your appearance and stands posted to **22-09-2025**, on that day your personally or through Advocate attend before the above Hon'ble Court at **10:30 A.M.**, failing which the Hon'ble Court is decided under the Court of law.

(By Order of the Hon'ble Court)
K. PRAKASA RAO & M.P. NAIDU,
Advocates, Visakhapatnam.
Cell: 8074537294, 9703485793.

IN THE HON'BLE COURT OF THE IV ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM
O.S. 533/2025

Between:
Guntuboyina Indumathi
...Plaintiff
And:
Nunna Chinna Rao & another
...Defendants

SUMMONS

To,
D-1: Nunna Chinna Rao,
S/o. Appala Swamy, Hindu,
aged 45 years, R/at D.No.8-17-9/1,
Nethaji Street, Chinna Waltair,
Visakhapatnam.
D-2: Nunna Lakshmi,
W/o. Chinna Rao, Hindu,
aged 40 years, R/at D.No.8-17-9/1,
Nethaji Street, Chinna Waltair,
Visakhapatnam.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you and the suit stands posted to **10-09-2025** for your appearance on that day **10:30 A.M.** you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
D. VENKATESH,
Advocate
Visakhapatnam,
Cell: 98480 48377.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL CIVIL (SENIOR DIVISON) JUDGE AT VISAKHAPATNAM
E.P. 21/2020 IN O.S.No. 1127/2016

Between:
Gembali Naga Raju @ anothers
... DHrs / Plaintiffs
And:
Golagana Ravi Shankar
... JDr / Defendant

SALE NOTICE

To,
Golagana Ravi Shankar,
S/o. Malleswara Rao,
aged 46 years,
Residing at D.No. 22-73-26,
Seetharamaswamy Temple
Street, Visakhapatnam - 1

Please take sale notice that the above named DHrs/Plaintiffs instituted the above E.P. 21/2020 in O.S. 1127/2016 against you and the same is stands posted **18-09-2025 at 10-30 A.M.** for the purpose of 'SALE NOTICE', on that day, you are personally or through advocate attend before the Hon'ble Court at **10-30 A.M.** failing which the matter will be heared and determined in your absence exparte asper law.

KANDREGULA JAGADHESWARA RAO
Advocate,
Visakhapatnam-16.
Cell : 9848062634,
8886329999

పోలింగ్ కేంద్రాలను మార్పు చేయాలి

ప్రజాశక్తి- సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో పలు పోలింగ్ కేంద్రాల మార్పులు చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అన్నారు. గురువారం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలా నిర్వహించే ఓటర్ల జాబితా సమీక్షా సమావేశం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఆర్‌వో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జ్ఞానవేణి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బిఎల్ఒ, సూపర్‌వైజర్లు, పలు రాజకీయపార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు , మాట్లాడుతూ ఆక్సిజన్ టవర్స్ వద్ద కొత్త పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని, కెఎస్ఆర్ వ్యాలీ, సీతమ్మధార, వసంత బాల స్కూల్, బిర్లా జంక్షన్ వద్ద లక్ష్మీ నివాస్ అపార్ట్‌మెంట్స్ తదితర పోలింగ్ కేంద్రాల్లో మార్పులు చేపట్టాలని సూచించారు. నేషనల్ హైవే దాటాల్సి వస్తున్న ఓటర్ల సమస్యను దృష్టిలో పెట్టుకుని తగు ఏర్పాట్లు చేయాలని కోరారు.

వేపగుంట : పెందుర్తి తహసీల్దారు కార్యాలయంలో ఇఆర్ఒ శేషశైలజ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటర్లు నమోదు, చనిపోయిన ఓటర్ల తొలగింపు ఎస్‌విఇఇపి యాక్టివిటీస్, ఎన్నికల సంఘం మార్గదర్శకాలపై చర్చించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యంతరాలుంటే తెలియజెప్పాలని కోరారు.

డిసిసిబి బ్రాంచి ప్రారంభం

ప్రజాశక్తి-ఆనందపురం : మండల కేంద్రమైన ఆనందపురంలో గురువారం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డిసిసిబి) 32వ బ్రాంచ్‌ను స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు సహకార బ్యాంకు సేవలు మరింత చేరువ కావడానికి,. రైతులు, చిన్న వ్యాపారులకు మరింత సులభంగా రుణాలు పొందేందుకు అదనపు బ్రాంచ్‌లు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కోన తాతారావు, జిల్లా సహకార అధికారి ప్రవీణ్, ఎల్‌డిఎం. శ్రీనివాస్, ఎపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు పంచకర్ల నాగ సందీప్, డిప్యూటీ రిజిస్ట్రార్ కె. కిరణ్‌కుమారి, డిసిసిబి సిఇఒ డివిఎస్.వర్మ, జిఎం అన్నపూర్ణ, బి. శ్రీనివాస్‌రావు, డిజిఎం అశోక్ కుమార్, ఎల్. అప్పలరాజు,అప్కాబ్ ఐటీ విభాగం అధికారి మోహన్‌కృష్ణ, మధురవాడ, భీమిలి, పద్మనాభం శాఖ మేనేజర్లు, పిఎసిఎస్ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. ఆనందపురం కొత్త బ్రాంచ్ మేనేజర్‌గా సీత నాగలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు.

డిసిసిబి బ్రాంచిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గంటా

పిఎసిఎస్ చైర్మన్ల ప్రమాణస్వీకారం

రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పదవులకు వన్నె తెచ్చేలా సేవ చేయాలని పిఎసిఎస్ చైర్మన్లకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచించారు. స్థానిక ఫంక్షన్ హాల్‌లో పిఎసిఎస్ చైర్మన్లుగా గంద్రెడ్డి సోంబాబు (శొంఠ్యాం), రౌతు నాగరాజు (వేములవలస), పాండ్రంగి అప్పలరాజు (ఆనందపురం), మొకర అప్పలనాయుడు (పద్మనాభం), పోతిన ప్రసాద్ (మధురవాడ), బర్నాల సత్య శ్రీనివాస్ (పాండ్రంగి), జుత్తాడ గణేష్ (గంధవరం), గుడ్డాల ఎల్లయ్య (మజ్జివలస), కర్నీడి శ్రీరాములు (రెడ్డిపల్లి) ప్రమాణ స్వీకారం చేశారు. కూటమి నాయకులు చిక్కాల విజయ్‌బాబు, తమ్మిన అప్పలరాజు, బంటుబిల్లి శ్రీనివాసరావు, బిఆర్‌బి. నాయుడు, తాత్రాజు అప్పారావు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, మీసాల సత్యనారాయణ, బలిరెడ్డి మల్లికార్జునరావు పాల్గొన్నారు.

అదృశ్యమైన వ్యక్తి ఆచూకీ లభ్యం

ప్రజాశక్తి -గోపాలపట్నం : ఇంట్లో మనస్పర్థలు కారణంగా గతనెల 29న ఇంటి నుంచి వెళ్లిపోయిన కారుమూరు చిన్ను అనే వ్యక్తి ఆచూకీని స్థానిక పోలీసులు కనుగొన్నారు. తన భర్త ఇంట్లోంచి వెళ్లిపోవడంపై చంద్రానగర్‌కు చెందిన కారుమూరు స్వాతి పోలీసులను ఆశ్రయించారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు, సిఐ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో సాంకేతికత సాయంతో హెచ్‌సి గణేష్ ఆధ్వర్యంలో గాలింపు చేపట్టి ఆచూకీ కనిపెట్టారు. భార్యాభర్తలకు కౌన్సెలింగ్ నిర్వహించి పంపేశారు.

తూతూమంత్రంగా ఆక్రమణలపై చర్యలు

ప్రజాశక్తి- పెందుర్తి : జివిఎంసి 97వ వార్డులో ద్రోణంరాజునగర్‌లో సర్వేనెంబర్ 19/2,3లో ప్రభుత్వస్థలంలో అక్రమ నిర్మాణాల ఆరోపణలపై అధికారుల తూతూమంత్రపు చర్యలపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక వ్యక్తి జిరాయితీ భూమిగా జివిఎంసి ప్లాన్ అప్రూవల్‌తో చేపట్టిన నిర్మాణంలో బంజరు భూమి ఉందన్న ఫిర్యాదుతో రెండు నెలల క్రితమే పనులను నిలుపుదల చేశారు. జివిఎంసి నుంచి నోటీసు కూడా జారీ చేశారని స్థానికులు అంటున్నారు. ఇదే సర్వేనెంబరులోని ప్రభుత్వ స్థలాన్ని పోలీసుశాఖ సోషల్ వెల్ఫేర్ వర్క్‌కు కూడా స్థలం కేటాయించారు. సర్వే జరిగిన తర్వాత నిర్మాణం చేపట్టాలని సంబంధిత వ్యక్తికి సూచించినా, బుధవారం రాత్రి ఆదరాబాదరగా పనులు చేపట్టడంపై స్థానికుల నుంచి అందిన సమాచారం మేరకు గురువారం ఉదయం రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ, విఆర్ఒలు ప్రహరీ చిన్నభాగాన్ని తొలగించి వెళ్లిపోయారని అంటున్నారు. రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్ ఎసిపి, ఇతర సిబ్బంది నిర్వాకంపై స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వభూమిని పరిరక్షించాలని కోరుతున్నారు.

దీనిపై తహశీల్దార్ వెంకటప్పారావు వివరణ కోరగా, ఆదే సర్వేనెంబరులో ఫిర్యాదుపై రెండు నెలల క్రితమే పనులు నిలుపుదల చేశామన్నారు. సర్వే చేసిన తర్వాత పనులు చేపట్టాలని సూచిస్తే ఆదరాబాదరాగా చేయడంతో సిబ్బందిని పంపి మరోమారు నిలుపుదల చేశామన్నారు. సర్వే చేసి, సరిహద్దులు నిర్ధారించిన తర్వాత పనులు కొనసాగించాలని సూచించినట్లు తెలిపారు.

మహిళా సిబ్బందికి అసభ్యకర మెసేజ్‌లు పంపిన

మాజీ ఉద్యోగికి మూడేళ్ల జైలు

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : మహిళా సిబ్బందికి అసభ్యకర మెసేజ్‌లు పంపిన మాజీ ఉద్యోగికి మూడేళ్ల జైలుశిక్ష విధిస్తూ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎం. ప్రదీప్‌కుమార్ గురువారం తీర్పు వెలువరించారు. బుట్టచిరాజుపాలెం నివాసి, పాత్ర ఇండియా బిపిఒ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మాజీ ప్రాసెస్ ఎగ్జిక్యూటివ్ డబ్బేరు సాయికుమార్ నకిలీ ఈమెయిల్స్ ఉపయోగించి మహిళా సిబ్బందికి దూషణాత్మక, లైంగిక సూచనలతో కూడిన సందేశాలను పంపేవాడని విచారణలో తేలింది. కంపెనీ తరపున అడ్మినిస్ట్రేటివ్ ఎగ్జిక్యూటివ్ మీసాల లోకేశ్ 2024 ఏప్రిల్ 10న సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సిఐ కె. భవాని ప్రసాద్‌రావు దర్యాప్తు జరిపి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేయగా, సీనియర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మైలపిల్లి ఆదినారాయణ వాదించి, నిందితుడి అభియోగాలను నిరూపించారు. దీంతో నిందితుడికి మూడేళ్లజైలుశిక్షతోపాటు రూ.30వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పుచెప్పారు.. జరిమానా చెల్లించకపోతే మరో రెండు నెలలు సాదారణ కారాగార శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. కాగా గతంలో ఇదే నిందితుడు శేషపు దుర్గాభవానిపై ఇలాంటి నేరానికి పాల్పడగా, ఆ కేసులోనూ మూడేళ్ల జైలు, రూ.30వేలు జరిమానా విధించారు.

నేరాలు ఘోరాలు

చైన్ స్నాచర్ అరెస్ట్

ప్రజాశక్తి - ఆరిలోవ : వాకింగ్ చేస్తున్న మహిళ మెడలోని బంగారు పుస్తెల తాడును దొంగిలించిన కేసులో నిందితుడిని, అతనికి సహకరించిన బాలుడిని ఆరిలోవ క్రైమ్ పోలీసులు పట్టుకున్నారు. వివరాలివి. గత నెల 25న ఉదయం సుమారు 6 గంటలకు ఆదర్శనగర్ ప్రాంతానికి చెందిన వాకముడిల కృష్ణవేణి(49) జాతీయరహదారి గుండా కాలినడకకు వస్తుండగా,. విమ్స్ ప్రధాన ద్వారం వద్ద వెనుక నుంచి ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి కృష్ణవేణి మెడలోని 3 తులాల బంగారు పుస్తుల తాడును తెంపుకుపోయారు.

బాధితురాలి ఫిర్యాదు మేరకు క్రైమ్ డిసిపి లతా మాధురి ఆదేశాల ద్వారకా సబ్ డివిజన్ క్రైమ్ సిఐ చక్రధర్ పర్యవేక్షణలో ఆరిలోవ ఎస్ఐ హరికృష్ణ సిబ్బందితో బృందాలుగా దర్యాప్తు జరిపి, పెదవాల్తేరు రెల్లివీధి, కనకమ్మ గుడి ప్రాంతానికి చెందిన యరమశెట్టి అవిక్‌కుమార్(19) అలియాస్ పిల్లాను గురువారం అదుపులోకి తీసుకున్నారు. బంగారు గొలుసును అమ్మగా వచ్చిన సొమ్మును, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించి నిందుతులను పట్టుకొని సొత్తును రికవరీ చేసిన పోలీసులను సిసి శంకబ్రత బగ్చీ అభినందించారు.

3 కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి- చీడకాడ:మూడు కేజీల గంజాయితో ఇద్దరు వ్యక్తులు పట్టుకొని కేసు నమోదు చేసి కోర్టు తరలించడం జరిగిందని ఎస్సై సతీష్ తెలిపారు. ఆయన అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. చీడకాడ మండలం కోణాం పంచాయతీ నుండి గంజాయి తరలిస్తున్నట్టు అందిన సమాచారం మేరకు ఎస్సై సతీష్ తన సిబ్బందితో బుధవారం సాయంత్రం వాహనాలు తనిఖీ చేస్తుండగా మోటార్ సైకిల్ పై వెళుతున్న ఇద్దరు వ్యక్తులు పోలీస్ సిబ్బందిని చూసి వెళ్ళిపోతుండగా వారిని పట్టుకొని తనిఖీ చేశారు. మూడు కేజీల గంజాయితో పట్టుబడ్డారు. వారిని కోర్టుకు తరలించి కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పరవాడ : పరవాడ ఫార్మా సిటీ సమీపంలో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... పరవాడ ఫార్మా సిటీ సమీపంలో జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి తీవ్రంగా గాయపడగా, సమాచారం అందుకున్న పోలీసులు 108 అంబులెన్స్‌లో అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందారు. మృతుడి వివరాలు తెలియరాలేదు. మృతుడిని ఎవరైనా గుర్తిస్తే వెంటనే పరవాడ పోలీస్ స్టేషన్‌ను, 9440796038 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని ఇన్‌స్పెక్టర్ కోరారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT: VISAKHAPATNAM
I.P. 16/2025

Between:
Smt. Boddu Nalini, W/o. Boddu Durga, Hindu, aged 37 years, R/at D.No.2-5-116 Fisherman Colony, L.B. Colony, MVP Colony, Visakhapatnam-530017 ...Petitioner
And:
R-1: Nanipalli Rama Lakshmi, Hindu, 34 years, R/at D.No.2-5-202, Fisherman Colony, Appughar Park, MVP Colony, Visakhapatnam-17
R-2: Rudra Santhoshi Kumari, W/o. R. Ramakrishna, Hindu, 38 years, R/at D.No.2-5-201, Fisherman Colony, Appughar Park, MVP Colony, Visakhapatnam-17
R-3: Vanka Danamma, W/o.Vanka Raju Hindu, 55 years, R/at D.No.2-5-205, Fisherman Colony, Appughar Park, MVP Colony, Visakhapatnam-17
R-4: Vanka Rama, W/o. Vanka Raju, Hindu, 30 years, Rest-do-
R-5: Dathula Sujatha, W/o.D.Rama Rao Hindu, aged 50 years, R/at Fisherman Colony, Appughar Park, MVP Colony, Visakhapatnam-17
R-6: Perla Lakshmi, W/o. Perla Dasu, Hindu, 40 years, R/at D.No.2-5-201, Fisherman Colony, Appughar Park, Sector-9, MVP Colony, Visakhapatnam-17
R-7: Pitta Kondamma, W/o. P. Satyanarayana, Hindu, 42 years, R/at D.No.2-5-193, Fisherman Colony, Appughar Park, Sector-9, MVP Colony, Visakhapatnam-17
R-8: Boddu Devi, W/o. Boddu Raju, Hindu, 32 years, R/at D.No.2-5-132, Fisherman Colony, Appughar Park, MVP Colony, Visakhapatnam-17
R-9: Marupilli Yelamaji, W/o. M. Dasa Rao, Hindu, 36 years, R/at D.No.2-5-154, Fisherman Colony, Appughar Park, MVP Colony, Visakhapatnam-17
R-10: Chilla Ramanamma, W/o. Chilla Appalaswamy, 33 years, R/at D.No.2-5-201, Fisherman Colony, Appughar Park, Sector-9, MVP Colony, Visakhapatnam-17 ...Respondents

GENERAL NOTICE

The public are hereby informed that the above named petitioner filed the above I.P. 16/2025 on the file of the Hon'ble II Addl. Civil Judge (Senior Division) at Visakhapatnam to declare her as an insolvent and the matter stands posted to **22-09-2025** for hearing. So public are hereby informed that any objections can be raised in the above case before the Hon'ble Court on **22-09-2025** either in person or through an Advocate at **10:30 A.M.**
(By Order of the Hon'ble Court)
G. RAMU, Advocate,
Visakhapatnam-20, Cell: 9030547704

IN THE HON'BLE COURT OF THE V ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM
O.S. 1681/2022

Between:
Smt. Manorama Devi ...Plaintiff
And:
Sri Gorli Ramakrishna & 2 others ...Defendants

SUMMONS

To,
D-1: Sri Gorli Ramakrishna, S/o. Sri G. Appa Rao, Hindu, aged 43 years, R/at D.No.18-18, LIG-1-123, APRHB Colony, Visakhapatnam-530041.
D-2: Smt. Gorli Aruna, W/o. Gorli Ramakrishna, Hindu, aged 36 years, R/at D.No.18-18, LIG-1-123, APRHB Colony, Visakhapatnam-530041.

Please take notice that the above named plaintiff has instituted the above suit against both of you and other for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **18-09-2025** for your appearance on that day **10:30 A.M**. you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, ex-parte as per law.
(By Order of the Hon'ble Court)
K. JAGANNADHAM,
V. SRIDHAR
L. BHARTHI,
Advocates, Visakhapatnam
Cell: 8332903391.

వేలం ప్రకటన

మహారాజశ్రీ భీమునిపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 58/2023 in O.S. 280/2022

చిల్ల అప్పలసూరి . . . D.Hr
మరియు:
పిలక సంతోష్‌కుమార్ . . . J.Dr

ఇందుమూలంగా శ్రీకోర్టు వారి ఆర్డరు ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు దావా డిక్రీ ప్రకారం బాకీ రాబట్టే నిమిత్తం పైనెంబరు అమలు D.Hr షెడ్యూలు దాఖలా J.Dr యొక్క స్థిరాస్తిని వేలం వేయించకోరి దాఖలు చేయగా శ్రీకోర్టు వారు షెడ్యూలు స్థిరాస్తిని వేలం వేయించే నిమిత్తం **తే: 19-09-2025దీకి** వాయిదా వేసియున్నారు. ఇందు నిమిత్తం వాయిదా రోజున **ఉదయం 10-30 గంటలకు** పై కోర్టు ఎవ్వరైనా హాజరుఅయి వేలంలో పాల్గొనవలసినదిగా ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE

House site and Extent of 174.33 Sq.Yards, Plot No. 81 in VUDA Aprroved Layout, Covered by Survey Nos. 127/1 to 8, 128/1 to 13, 128/15 and 126/5 and 8/3, situated at sangivalasa village, Bheemunipatnam Mandal Visakhapatnam District with in the limits of the Greater Visakhapatnam Municipal Corporation, Visakhapatnam and as bounded by
East : Plot No. 46 of Sukhibhava Layout
South : Plot No. 80
West : 40 feet Foad
North : Plot No. 82

SANAPATI ESWARA RAO
Advocate, Flat No. C-21, Lakshmi Nivasam
Birla Junction, Bapuji Nagar,
Visakhapatnam - 530007

IN THE HONOURABLE COURT OF THE I ADDITIONAL DISTRICT JUDGE AT VIZIANAGARAM.
O.S.No.18/2025.

Between:
Smt. Lingam Swathi and another....Plaintiffs.
And:
Smt. Garapati Annapurna and 12 others. ......Defendants.
To:
The 1st Defendant: Sri Garapati Annapurna, W/o Mohana Krishna, Door No.9-30-2/1, Balaji Nagar, Siripuram, Visakhapatnam.
The 2nd Defendant: Sri Lingam Sarath Babu, S/o late Bhogeswara Rao, House No.9-30-2, Plot No.26, 5th Floor, above PMJ Jewellers, Balaji Nagar, Siripuram Junction, Visakhapatnam.
The 8th Defendant: Sri Kalagarla Abhiram, S/o Sanyasi Raju, Door No.50-93-5/2, Flat No. GF-3, near Gurudwar, Shantipuram, Akkayyapalem, Vishakapatnam Town.

Please take notice that the above suit is filed by the plaintiff against all of you and others. The said matter is posted to **11-09-2025** and all of you have directed to appear before the said Honourable Court at **10-30 A.M.** either personally or through an advocate, failing which the matter will be decided in your absence with the material available on record.

KVNTHAMMANNA SETTY
ADVOCATE FOR THE PLAINTIFF.
Advocate Mahalakshi Nagar,
Ring Road, Vizianagaram
Cell : 9440193606

గణపతి లడ్డూ వేలం

ప్రజాశక్తి- భీమునిపట్నం : జివిఎంసి మూడో వార్డు బోయి వీధిలో క్రేజీ బాయ్స్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాల్లో లడ్డూను గురువారం వేలం వేశారు. స్థానిక టిడిపి నాయకులు కొక్కిరి అప్పన్న రూ 11, 500లకు లడ్డూను దక్కించుకున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు

తగరపువలస : గణేష్ ఉత్సవాల్లో భాగంగా గురువారం భీమిలి మండలం, టి నగరపాలెం, జీరు పేట గ్రామాల్లో అన్నసమారాధనలు నిర్వహించారు.

వినాయకుని లడ్డూ రూ.59 వేలు

పాయకరావుపేట : మండలంలోని పాల్మెన్‌పేట పంచాయతీ, కొర్లయ్య పేటలో శ్రీహనుమాన్ వీధిలో నెలకొల్పిన సిద్ధి వినాయకుడి లడ్డూను వేలం పాటలో గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు మేరుగు సంజీవ్ రూ.59 వేలుకు సొంతం చేసుకున్నారు. వేలం పాటలో మైలపల్లి శివాజీ, దైలపల్లి బాబూజీ, మైలపాలి కాసులు, సింగిరి రమణ, మైలపల్లి కోటి, పారా జగన్నాధం, సింగిరి బాబూజీ తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు ఇఒఐకి వ్యతిరేకంగా ప్రచారం

జోగవానిపాలెంలో ప్రచారంలో సిపిఎం నేతలు

ప్రజాశక్తి- గాజువాక : విశాఖ స్టీల్ ప్లాంట్ ఇఒఐకి వ్యతిరేకంగా గురువారం సిపిఎం ఆధ్వర్యంలో జోగవానిపాలెంలో ప్రచారం చేపట్టారు. ఈనెల 11న పాత గాజువాకలో సిపిఎం ఆధ్వర్యంలో జరుగు బహిరంగసభను జయప్రదం చేయాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు కిరీటం, సంతోషం, కల్యాణి, వర్మ, డాక్టర్ రమేష్‌కుమార్, ఎల్ బంగారు నాయుడు పాల్గొన్నారు.
బహిరంగ సభకు సిపిఎం జాతీయ కార్యదర్శి ఎంఎ బేబీ, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు పుణ్యవతి, సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నర్సింగరావు పాల్గొంటారన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి గాజువాక జోన్ 72వ వార్డులో మౌలిక సౌకర్యాలు కల్పన కు కృషి చేస్తానని వార్డు కార్పొరేటర్ ఎజె. స్టాలిన్ అన్నారు. గురువారం చైతన్య నగర్, ఎంప్లాయీస్ కాలనీలో హైమాస్ట్ లైట్లను స్టాలిన్ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, వార్డు పరిధిలో కోట్లాది జివిఎంసి నిధులతో సిసి, బిటి రోడ్లు, పార్కులు అభివృద్ధి చేశానన్నారు. కార్యక్రమంలో వార్డు టిడిపి అధ్యక్షులు ఎ.లక్ష్మణరావు, దాసరి విజయసాయి, జె.వీరయ్య, ప్రభుకుమార్, కన్నారావు, ఎస్‌వి.సుబ్బారావు. మణి, సిపిఐ కార్యదర్శి జి.ఆనంద్, కె. అప్పారావు పాల్గొన్నారు.

ఎపి నాటక అకాడమీ డైరెక్టర్‌గా రేఖా జ్యోతి

రేకా జ్యోతిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

ప్రజాశక్తి - ఆరిలోవ : ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ డైరెక్టర్‌గా ఆరిలోవ ప్రాంతానికి చెందిన సీనియర్ టిడిపి మహిళా దళిత నాయకురాలు రేఖా జ్యోతిని పార్టీ అధిష్టానం నియమించింది. తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామక్రిష్ణబాబును ఆమె మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను శాలువ, పుష్పగుచ్ఛంతో ఎమ్మెల్యే వెలగపూడి సత్కరించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు, నారా లోకేష్, ఎమ్మెల్యే వెలగపూడి, ఎంపీ శ్రీభరత్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావులకు రేఖా జ్యోతి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు, పార్లమెంట్ ఎస్‌సి సెల్ అధ్యక్షులు బుడుమూరు గోవిందు, గాడి సత్యం, తిమోతి పాల్గొన్నారు.

సంపద తయారీ కేంద్రాల పరిశీలన

(**పజాశక్తి- ఆనందపురం :** మండలంలోని గంభీరం, వెల్లంకి గ్రామాల్లో సంపద తయారీ కేంద్రాలను జిల్లాస్థాయి అభివృద్ధి అధికారి (డిఎల్‌డిఎ) సి.ఉషారాణి గురువారం ఆకస్మిక తనిఖీచేశారు. గంభీరం గ్రామంలో తడి చెత్తతో వర్మీ కంపోస్ట్ తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, ఇంటింటా చెత్త సేకరణపై సమీక్షించారు. ఇంకా మెరుగులు దిద్దుకోవాలని సూచించారు. వెల్లంకి గ్రామంలో సంపద కేంద్రంలోని గ్రీన్‌గార్డ్ పనితీరును సమీక్షించారు. వర్మీ కంపోస్ట్ అమ్మకాలపై ఆరాతీసి, మార్కెటింగ్ సదుపాయం కల్పనకు జిల్లా కలెక్టర్‌తో చర్చించి తగు చర్యలు తీసుకుంటానన్నారు పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖ ఉక్కును పరిరక్షించుకుంటాం

- రౌండ్‌టేబుల్ సమావేశంలో అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల జెఎసి నేతల ప్రతిజ్ఞ

రౌండ్‌టేబుల్ సమావేశంలో సంఘీభావం ప్రకటిస్తున్న జెఎసి నేతలు

ప్రజాశక్తి-సీతమ్మధార : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటుపరం కాకుండా ప్రభుత్వరంగంలోనే కొనసాగేలా కాపాడు కుంటామని అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నేతలు స్పష్టం చేశారు. గురువారం విశాఖ ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రెహమాన్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ మేరకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ విశాఖస్టీల్‌ప్లాంట్‌ను శతశాతం ప్రయివేటుకు కట్టబెట్టాలని 2021 నుంచి శతవిధాలా ప్రయత్నిస్తోం దన్నారు. జీతభత్యాలు ఇంటిఅద్దెలు చెల్లించకుండా ఉద్యోగ కార్మికులను వేధిస్తూ, రెండువేల మంది రెగ్యులర్ ఉద్యోగులను విఆర్‌ఎస్ పేరుతో, ఐదు వేలమంది కాంట్రాక్టు కార్మికులను తొలగించిందన్నారు. ఇపుడు ప్లాంటును 46 విభాగాలుగా విభజించి ఇఒఐ పేరుతో ప్రైవేటీకరణకు టెండర్లు పిలవాలని దుర్మార్గమైన ఆలోచనకు తెరదీసిందన్నారు. ఉక్కు ఉద్యమాన్ని నిర్వీర్యం చేయడానికి పోలీసులను ప్రయోగిస్తూ, కూర్మన్నపాలెం గేటు వద్ద దీక్షాశిబిరం తొలగించి, మళ్లీ పెట్టుకోవడానికి అనుమతులను నిరాకరించడం దుర్మార్గమన్నారు.
సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి కుమార్ మాట్లాడుతూ, నాడు జగన్, నేడు చంద్రబాబు ప్రభుత్వాలు స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు కేటాయించి, ప్రయివేటుపరం కాకుండా కాపాడుతామని మాటల్లో చెబుతున్నారే తప్ప కార్యాచరణ లేదన్నారు. దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్టీల్ ప్లాంట్లకు సొంత గనులున్నా, 40ఏళ్ల విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు లేకపోవడం శోచనీయ మన్నారు.రాష్ట్రంలోనే ప్రభుత్వరంగంలో భారీ పరిశ్రమ విశాఖ ఉక్కును పరిరక్షించుకోకుంటే భవిష్యత్‌లో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ చరిత్రహీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు.
ఎఐటియుసి జాతీయ గుర్తింపు యూనియన్ కార్యదర్శి ఆదినారాయణ మాట్లాడుతూ విశాఖ ఉక్కుకు కాకుండా, నక్కపల్లిలో ప్రారంభించనున్న ఆర్సెల్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులివ్వాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేయడం అన్యాయ మన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనంతోపాటు సొంతగనులు కేటాయిం చాలని డిమాండ్ చేశారు. జివిఎంసిలో వైసిపి ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఉక్కు పరిరక్షణ ఉద్యమానికి వైసిపి అండగా ఉంటుంద న్నారు. రైటర్స్ అకాడమీ చైర్మన్ వివి. రమణమూర్తి మాట్లాడుతూ 17 వందల రోజుల స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ ఉద్యమంపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి సరికాదని, దీనిపై తక్షణమే స్పందించి, ప్రయివేటీకరించబోమని ప్రకటించకుంటే రానున్న రోజుల్లో రాజకీయ నేతల ఇళ్లను ముట్టడించక తప్పదని హెచ్చరించారు సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎవి వర్మరాజు, సిపిఐ ఎంఎల్ నాయకులు వై కొండయ్య, గణేష్ పాండా, ప్రజాపోరు నాయకుడు కె దేవా, ఎంసిపిఐయు నాయకుడు జివిఎం రెడ్డి ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ రవీంద్రనాథ్, ఎజె స్టాలిన్, ఎం పైడిరాజు, స్టీల్ ఇంటక్ నేతలు నీరుకొండ రామచంద్రరావు, బి నాగ భూషణం, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు వై రాంబాబు, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యు.రాజు, ఐద్వా, ఎన్‌ఎఫ్ఐ నేతలు పిఒడబ్ల్యు జిల్లా కార్యదర్శిఎండిబేగం, ఎన్‌నాగభూషణం పాల్గొన్నారు.

భక్తులపై గూండా గిరి!

లక్ష చీరల గణపతి నిర్వాహకులపై ఆగ్రహం

ప్రజాశక్తి-గాజువాక : ఆది నుండి వివాదాలకు కేంద్ర బిందువుగా ఉన్న గాజువాక లంక గ్రౌండ్స్‌లోని లక్ష చీరల గణపతి నిర్వాహకుల వ్యవహారం చివరకు భక్తులపై దాడి చేసే స్థాయికి చేరింది. పేరులోనే ఎంటర్‌టైన్‌మెంట్స్ అని పెట్టుకున్న ఈ సంస్థ చేస్తున్నదంతా భక్తి ముసుగులో వ్యాపారమేనని బహిరంగంగానే విమర్శలున్నాయి. గడచిన పదేళ్ల నుండి వచ్చే రాబడితో ఆర్థికంగా బలపడి, రాజకీయ నేతలు, అధికారులను మేనేజ్ చేసే స్థాయికి నిర్వాహకుడు ఎదగడంపై దీనిపై ఎన్ని విమర్శలొచ్చినా ఎవరూ పట్టించుకోరని ధీమాతో ఇక్కడ వ్యవహారం సాగుతోందని అంటున్నారు.
ఉత్సవాలకు ముందే స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రెస్ మీట్ పెట్టి వినాయకుని దర్శనానికి భక్తులు ఎటువంటి టిక్కెటు తీసుకోనవసరం లేదని స్పష్టం చేశారు. ఇక నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్జీతోపాటు గాజువాక పోలీసులు సైతం ముందస్తుగానే ఉత్సవ నిర్వాహకులకు హెచ్చరికలు చేశారు. చిన్నాచితక గణేష్ మండల నిర్వాహకులు దీన్ని పాటిస్తున్నప్పటికీ, లంకా గ్రౌండ్స్‌లోని గణనాథుని దర్శనం కావాలంటే రూ. వంద టిక్కెట్ తీసుకోవాల్సిందేనని నిర్వాహకులు వసూలు చేస్తున్నారు. ఒక పక్క ఉచిత దర్శనమున్నప్పటికీ, ఇక్కడ టిక్కెట్ల దందామాత్రం యథేచ్ఛగా సాగుతోందని అంటున్నారు. మంగళ, బుధవారాల్లో నగరంలోని ఇతర ప్రాంతాల నుంచి భక్తులు ఇక్కడి లక్షచీరల గణనాథుని చూసేందుకు రాగా, వారికి టిక్కెట్ తీసుకోవమని నిర్వాహకులు ఒత్తిడి చేయగా, వారు నిరాకరించడంతో భౌతిక దాడులకు పాల్పడినట్లు చెబుతున్నారు. వారు పోలీసులకు సమాచారమివ్వడంతో వారు వచ్చి సర్దుబాటు చేసి, ఉచితంగా దర్శనాలను కల్పించారు. పోలీసులు వెళ్లిపోయిన తర్వాత షరా మామూలుగానే టిక్కెట్ల దందా సాగింది. దర్శన టిక్కెట్లతోపాటు లోపల గోత్రనామాలతో పూజలు, సంపూర్ణదర్శనం, ఇతరత్రా పేరుతో అదనంగా రూ.500వరకు వసూలు చేస్తున్నారని తెలుస్తోంది. ఇక పార్కింగ్ ఫీజులు, ఇతరత్రా వ్యవహారాలన్నీ సాగుతున్నాయి, పోలీసులు, నేతలు టిక్కెట్ల వసూళ్లపై స్పష్టమైన ఆదేశాలు, సూచనలు చేసినప్పటికీ, గాజువాకలో మాత్రం వాటన్నింటినీ బేఖాతరు చేస్తూ బాహాటంగా దందా సాగిస్తూ ఇక్కడి నిర్వాహకులు పోలీసులకే సవాల్ విసురుతున్నారని పలువురు అంటున్నారు.

వ్యాధి నిర్ధారణ పరీక్షలన్నీ చేపట్టాలి

జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జగదీశ్వరరావు

ప్రజాశక్తి-సీతమ్మధార : వైద్యఆరోగ్య కేంద్రాల్లో ప్రభుత్వం నిర్దేశించిన 63రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు విధిగా చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వర రావు, ఆదేశించారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయ సమావేశ మందిరంలో మలేరియా అధికారులు, అసిస్టెంట్ మలేరియా అధికారులకు, సబ్ యూనిట్ అధికారులకు, సూపర్వైజర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్‌తో ు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఐవిఆర్‌ఎస్ నివేదికల్లో జిల్లాలో ల్యాబ్ టెస్ట్‌ల్లో బాగా వెనుకబడి ఉన్నట్లు స్పష్టం కావడంతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఈ మేరకు సూచనలు చేశారు. ఆరోగ్య కేంద్రాల్లోని ల్యాబ్‌ల్లో అన్ని టెస్టులకు అవసరమైన కెమికల్స్ సరఫరా చేయవలెనని జిల్లా మలేరియా అధికారిని ఆదేశించారు. సమావేశంలో ఎన్‌హెచ్‌ఎం డిపిఎంఒ డాక్టర్.బి.ఉమావతి, ఎఎంఒ సిహెచ్ సత్యనారాయణ, సబ్ యూనిట్ అధికారి నగేష్ పట్నాయక్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-కోటవురట్ల : మండలంలోని రాజుపేట, తంగేడు గ్రామాలకు సంబంధించి రెండు ఆశా వర్కర్ల పోస్టుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పిహెచ్సి వైద్యులు సంతోష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని, 12వ తరగతి చదివిన వారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 13వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

నేత్రదానంపై అవగాహనా ర్యాలీ

ర్యాలీలో శంకర్ ఫౌండేషన్ వైద్యులు, సిబ్బంది

ప్రజాశక్తి- వేపగుంట : 40వ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా, నాయుడుతోట శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. గోపాలపట్నం పెట్రోల్ బంక్ నుంచి నాయుడుతోటలోని ఆసుపత్రి వరకు కొనసాగిన ర్యాలీని కార్నియా విభాగాధిపతి డాక్టర్ నస్రిన్, డిప్యూటీ జనరల్ మేనేజర్ కె. వేణుగోపాల్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకర్ ఫౌండేషన్ కంటి వైద్య నిపుణులు మాట్లాడుతూ, నేత్రదానంతో మరణానంతరం ఈ లోకాన్ని చూసే భాగ్యం కలుగుతుందన్నారు. అపోహలు వీడి ప్రతిఒక్కరూ నేత్రం దానం చేయాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ జనరల్ మేనేజర్ (పిఆర్‌అండ్ లైజన్) కె. బంగారు రాజు, వైద్యులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కుల అందజేత

ప్రజాశక్తి- వేపగుంట : జివిఎంసి 94వ వార్డు వేపగుంట గ్రామంలో లబ్ధిదారునికి మంజూరైన బొత్స రమా, అలాగే బొబ్బరి యశ్వంత్‌కు చెరో రూ.1.02లక్షల చొప్పున ఆర్థిక సాయం చెక్కులను పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అందజేశారు. కార్యక్రమంలో 94వ వార్డు అధ్యక్షురాలు పిన్నింటి పార్వతి, గొంతిన హైమావతి, తనకాల శ్రీనివాసరావు ముటూరు చైతన్య పాల్గొన్నారు.
సీతమ్మధార : సిఎం సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థికసాయం చెక్కులను దక్షిణ జనసేన కార్యాలయంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ లబ్ధిదారులకు అందజేశారు. 29 వార్డు ఉప్పాడ లక్ష్మికి రూ, 35వేలు, 29 వార్డు ముద్ద సత్యవతికి రూ, రూ,28,400, 33 వార్డు శ్రీరామ్ సత్యవతికి రూ, 55వేలు, 35 వార్డు పత్తిగుళ్ల దుర్గ సంధ్యారాణి రూ, 50,786, 35 వార్డు పెద్దపల్లి సూర్యానికి రూ, 1,27,558, 36 వార్డు పైలా అర్జునరావుకు రూ, 60,వేలు, 36 వార్డు కడితి సూర్యకాంతానికి రూ, 50వేలు ఆర్థికసాయం చెక్కులను పంపిణీ చేశారు.

యూరియా కోసం రైతుల అగచాట్లు

వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రకటనలు

అనకాపల్లి అన్నపూర్ణ పిఎసిఎస్ వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులు

ప్రజాశక్తి-అనకాపల్లి

ఎరువులు కొరత లేదని ముఖ్యమంత్రి చెబుతున్నా, రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందజేస్తున్నామని వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నాయకులు ప్రకటనలు ఇస్తున్నా, గ్రామాల్లో వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. యూరియా కోసం గంటల తరబడి క్యూలైన్లో నిరీక్షించినా దొరకని పరిస్థితి ఉందని రైతులు గగ్గోలు పెడుతున్నారు.

గతంలో ఖరీఫ్ సీజన్లో మార్కెడ్ ద్వారా ప్రతి ఏటా అనకాపల్లి మండలంలోని అన్నపూర్ణ పిఎసిఎస్ ద్వారా 600 మెట్రిక్ టన్నులు, చింత నిప్పుల అగ్రహారం పిఎసిఎస్ ద్వారా 150 నుంచి 200 మెట్రిక్ టన్నులు, గౌరీ పిఎసిఎస్ ద్వారా సుమారు 120 టన్నులు ఎరువులు సరఫరా చేసేవారు. వైసిపి ప్రభుత్వం హయాంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు సరఫరా చేశారు. కూటమి ప్రభుత్వంలో ఈ ఏడాది గౌరీ పిఎసిఎస్ ద్వారా ఈ ఖరీఫ్ సీజన్లో 44 మెట్రిక్ టన్నుల యూరియాకు ఇండెంట్ పెట్టగా ఇంతవరకు 32 మెట్రిక్ టన్నులు మాత్రమే ప్రభుత్వం నుంచి వచ్చింది. అన్నపూర్ణ పిఎసిఎస్ పరిధిలోని 16 రైతు సేవ కేంద్రాలకు కేవలం 60 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది. నానో యూరియాను రైతులకు అలవాటు చేయాలని ప్రభుత్వం చూస్తున్నా రైతులు దానిని కొనుగోలు చేసేందుకు విముఖత చూపుతున్నారు. అలాగే ఒక డిఎపి నానో బాటిల్ కొంటే రెండు బస్తాలు ఏరియా ఇస్తున్నారు. గతంలో ఇటువంటి నిబంధనలు లేకుండానే రైతులకు కావలసినంత యూరియా సరఫరా అయ్యేదని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు.

రైతులకు సరిపడా ఎరువులు అందించాలి

దేవరాపల్లి : రైతులకు సరిపడా ఎరువులు అందించాలని వైసిపి ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ గతంలో రైతులకు ఏ ఇబ్బందులు లేకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు అందించేవారని, నేడు కూటమి ప్రభుత్వం ఎరువుల సరఫరాలో పూర్తిగా విఫలమైందన్నారు. తక్షణమే ఎరువులు సరఫరా చేయకుంటే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

పాస్ పుస్తకం లేక యూరియా ఇవ్వలేదు

కశింకోట : భూమి పాస్ పుస్తకం లేదని యూరియా ఇవ్వలేదని కశింకోట మండలం సుందరయ్యపేట పంచాయతీకి చెందిన రైతు ఈపి పోతురాజు అన్నారు. తమ పంచాయతీ పరిధిలో యూరియా లేక పోవడంతో గురువారం ఆయన యూరియా కోసం కశింకోట మేయిన్ రోడ్డు వద్ద ఎరువులు షాపుకు వచ్చారు. షాపులో ఆధార్ కార్డు సరిపోతుందని చెప్పారని, ఇప్పుడు భూమి పాస్ బుక్ ఉంటే తప్ప ఎరువులు ఇవ్వమని చెబుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన పాస్ పుస్తకం లేదని తెలిపారు.

బయట రూ.500కు అమ్ముతున్నారు

గతంలో పిఎసిఎస్ తద్వారా రైతులకు కావలసిన యూరియా లభించేది. ప్రస్తుతం రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు సరిపడా యూరియా లభించకపోవడంతో బయట మార్కెట్లో అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోంది. పిఎసిఎస్‌లో బస్తా రూ.260 ఉంటే బయటి మార్కెట్లో రూ.500కు పైబడి అమ్ముతున్నారు.

- పసుపులేటి నానాజీ, రైతు, ఊడేరు గ్రామం

నానో యూరియా కొంటే 2 బస్తాలు ఇస్తున్నారు

ప్రభుత్వం రైతులకు కావలసిన యూరియా రైతు సేవా కేంద్రాల ద్వారా ఇస్తామని చెబుతున్నా వాస్తవానికి ఆ పరిస్థితి లేదు. ఒక నానో యూరియా బాటిల్ కొంటె రెండు యూరియా బస్తాలు ఇస్తున్నారు. ఇటువంటి పరిస్థితులు గతంలో ఎప్పుడు లేవు. ప్రభుత్వం చొరవ చూపి యూరియా సరఫరాను పెంచాలి.

వైసిపి నాయకుల మాటలు నమ్మొద్దు

అనకాపల్లి : రాష్ట్రంలో ఎరువుల పంపిణీలో రైతులను ఆందోళనకు గురి చేస్తూ వైసిపి నాయకులు చేస్తున్న ప్రకటనలు నమ్మవద్దని కూటమి నాయకులు పేర్కొన్నారు. స్థానిక జనసేన కార్యాలయంలో గురువారం కూటమి నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనకాపల్లి మండలం అక్కిరెడ్డిపాలెం. 12టన్నులు, బగులవాడ 6, చింతనిప్పుల అగ్రహారం 12, గవరపాలెం ఆర్ఎస్‌కె ప్రభుత్వం అనుమతించిన ఎరువుల దుకాణంలో 292 టన్నులు, కుంచంగి 6, మామిడిపాలెం 6, కూండ్రం 6, మామిడి 12, పాపయ్యపాలెం 12, పిసినిగాడ 12, రేబాక 12, శంకరం 12, తుమ్మపాల, అన్నపూర్ణ పిఎసిఎస్ కలిపి మొత్తం 72 టన్నులు, తగరంపూడి 18, వెంకుపాలెం 12, ఊడేరు, దిబ్బపాలెం 6 టన్నులు ఇప్పటివరకు రైతులకు సరఫరా చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో కూటమి నాయకులు ద్వారపు రెడ్డి పరమేశ్వరరావు, కర్రి బాబి, ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు, గంగుపాము జగదీష్, రవి పాల్గొన్నారు.

యూరియా సరఫరా చేయాలని రాస్తారోకో

ప్రజాశక్తి-కె.కోటపాడు : రైతులందరికీ సరిపడా యూరియా సరఫరా చేయాలని కోరుతూ మండలంలోని ఏ.కోడూరు గ్రామంలో సిపిఎం ఆధ్వర్యాన గురువారం రాస్తారోకో నిర్వహించింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు వనము సూర్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల వర్షాలు సమృద్ధిగా పడటంతో రైతులు వరి నాట్లు అధికంగా వేశారని, ఇటువంటి పరిస్థితుల్లో రైతులకు కనీసం యూరియా సరఫరా చేయలేని దుస్థితిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని విమర్శించారు. వచ్చిన అరకొర యూరియా కోసం రైతులు సచివాలయాలు, వ్యవసాయ శాఖ కార్యాలయాలు చుట్టూ పడిగాపులు కాస్తున్నారని పేర్కొన్నారు. వారం రోజుల కిందట గంగవరం పోర్టుకు యూరియా వచ్చేసిందని కూటమి నాయకులు ప్రకటనలు గుప్పించారని, కాని ఇంతవరకు యూరియా సరఫరా చేయలేదని తెలిపారు. యూరియా వాడకపోవడంతో వరి నాట్లు కుళ్ళిపోతున్నాయని, తక్షణమే ప్రభుత్వం వ్యవసాయ అధికారులు స్పందించి రైతులందరికీ యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బయలుపూడి మల్లు నాయుడు, రొంగలి గోపి, లావేటి పాపయ్య, కోళ్ళ మల్లేశ్వరరావు, సూర్యుడి అచ్చం నాయుడు, బొడ్డు రామునాయుడు, వెలగల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యాన ఎ.కోడూరులో రాస్తారోకో చేస్తున్న రైతులు

రైతులందరికీ యూరియా పంపిణీ

కలెక్టర్ విజయ కృష్ణన్

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలో రైతులందరికీ యూరియా సక్రమంగా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. యూరియా సరఫరాపై దినపత్రికల్లో వచ్చిన వార్తలపై క్షేత్రస్థాయి విచారణ జరిపి నివేదిక అందజేయాలని అనకాపల్లి ఆర్‌డిఒ, జిల్లా వ్యవసాయశాఖ అధికారిని ఆదేశించినట్లు తెలిపారు. అధికారులు అందజేసిన నివేదిక ప్రకారం దేవరాపల్లి రైతు సేవా కేంద్రం-1 పరిధిలో 3వ తేదీ నుండి యూరియా పంపిణీ చేసినట్లు చెప్పారు. రైతులందరూ ఒక్కసారిగా వచ్చి గుమిగూడటంతో యూరియా పంపిణీలో ఆలస్యం జరిగింది తప్పా ఎటువంటి గొడవలు జరగలేదని పేర్కొన్నారు. మొత్తం 267 మంది రైతులకు 267 బస్తాలు సరఫరా చేసినట్లు చెప్పారు. ఇప్పటి నుండి 15 రోజులవరకు అన్ని రైతు సేవా కేంద్రాలు ప్రతి రోజూ తెరచి ఉంచాలని, గ్రామ విఆర్ఒ, విఎఎ, మహిళా పోలీసు తప్పనిసరిగా సంబంధిత రైతు సేవా కేంద్రంలో హాజరు కావాలని ఆదేశించినట్లు చెప్పారు.

కలెక్టర్ టెలికాన్ఫరెన్స్

కశింకోట : కసింకోట మండల పరిషత్తు సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులతో గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎరువులు సకాలంలో రైతులు అందించాలని, ఎటువంటి ఫిర్యాదులు అందినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో రెవెన్యూ, వ్యవసాయ శాఖ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

498 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ

కశింకోట : కసింకోట మండలంలో 498 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి ఎం.స్వప్న గురువారం తెలిపారు. మండలంలోని 11 టన్నులు యూరియా ప్రస్తుతం వుందని, రైతు సేవ కేంద్రాలకు మరో 60 టన్నులు యూరియా రావాల్సి ఉందని చెప్పారు.

ఎరువుల కొరత లేదు

రైతు సేవా కేంద్రాలను సందర్శించిన ఆర్‌డిఒ, వ్యవసాయ అధికారి

ప్రజాశక్తి-దేవరాపల్లి

ఎరువుల కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.మోహనరావు స్పష్టం చేశారు. బుధవారం "యూరియా కోసం అవస్థలు" అనే శీర్షికతో ప్రజాశక్తి దినపత్రికలో వచ్చిన కథనంపై జిల్లా యంత్రాంగం వెంటనే కదిలింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో ఆయేషా, జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహనరావు గురువారం దేవరాపల్లి రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి ఎరువుల పంపిణీ తీరును సమీక్షించారు. మండల వ్యవసాయ అధికారిణి ఎల్.వై.కాంతమ్మ నుంచి వివరాలు తీసుకున్న అధికారులు, రద్దీ తగ్గించేందుకు వీఆర్వో పర్యవేక్షణలో టోకెన్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. అవసరమైతే పోలీసు సహాయాన్ని తీసుకోవాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎరువుల సరఫరా, పంపిణీపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నామని వెల్లడించారు.

ఎసిబికి చిక్కిన విఆర్ఒ

ఎసిబికి పట్టుబడిన నగదుతో విఆర్ఒ

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మండలం జంటపల్లిరెడ్డి తుని గ్రామ రెవిన్యూ అధికారి గన్నమరాజు శ్రీసూర్య కృష్ణ పృథ్వీ 20 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు గురువారం పట్టుబడ్డారు. ఏసిబి డిఎస్‌పి బివిఎస్.నాగేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం... జె.తుని పంచాయతీ పరిధి నర్సింగబిల్లి గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడు గ్రామంలోని తన భూమి, తన అన్న భూమి మొత్తం రెండు ఎకరాల 10 సెంట్లు మ్యుటేషన్‌కు దరఖాస్తు చేశారు. మ్యుటేషన్ ప్రాసెస్ చేయడానికి జె.తుని విఆర్ఒ శ్రీసూర్యకృష్ణ పృథ్వీ రూ.20 వేలు డిమాండ్ చేశారు. దీనిపై ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేయగా, వారి ప్లాన్ ప్రకారం గురువారం విఆర్ఒ కార్యాలయంలో ఆయనకు రూ.20వేలు నగదు ఇస్తుండగా ఎసిబి అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. నిందితుని వద్ద నుండి లంచం సొమ్ము, సంబంధిత రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. విఆర్ఒపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

డెంగీతో మహిళ మృతి

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలోని బుచ్చెయ్యపేట గ్రామానికి చెందిన ఓ వివాహిత గురువారం డెంగీతో మృతి చెందారు. గ్రామానికి చెందిన ధనరెడ్డి హైమ (43) వారం రోజులుగా జ్వరంతో బాధపడుతూ స్థానిక ఆర్ఎంపి వైద్యుని వద్ద చికిత్స పొందుతోంది. అదే గ్రామంలోని ఓ ప్రైవేట్ ల్యాబ్‌లో రక్త పరీక్షలు చేయించుకోగా ఎటువంటి వ్యాధులు నిర్ధారణ కాలేదని సమాచారం. జ్వరం తగ్గకపోవడంతో బుధవారం ఉదయం 9 గంటలకు ఆమె తన భర్తతో విశాఖలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వైద్య పరీక్షలు నిమిత్తం వెళ్లారు. అక్కడ వైద్య పరీక్షలు అనంతరం వైద్యులు డెంగీ జ్వరంతో పాటుగా కామెర్లు వ్యాధి ఉన్నట్లు నిర్ధారించారు. అక్కడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం పరిస్థితి విషమించి మృతి చెందింది. ఆమెకు భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్‌పి

ప్రజాశక్తి-సబ్బవరం : ఎపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మండలంలోనిలోని దామోదరం సంజీవయ్య లా యూనివర్సిటీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన్ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఎరువుల దుకాణంలో తనిఖీలు

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని తాళ్ళపాలెం లక్ష్మి ట్రేడర్స్ ఎరువుల దుకాణంలో అధికారులు గురువారం తనిఖీలు చేశారు. రైతుల నుండి ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ లక్ష్మి సుభాషిణి, ఇన్‌చార్జ్ ఎంపిడిఒ ధర్మారావు, వ్యవసాయ శాఖ అధికారి ఎం.స్వప్న పాల్గొన్నారు.

సంపద కేంద్రాలను నిర్లక్ష్యం చేయొద్దు

ప్రజాశక్తి-కోటవురట్ల : గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను నిర్లక్ష్యం చేయరాదని జిల్లా పరిషత్ సీఈవో నారాయణమూర్తి అన్నారు. మండలంలోని తంగేడు గ్రామాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపద కేంద్రాల నిర్వహణ సక్రమంగా ఉంటే పారిశుద్ధ్యం మెరుగుపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, ఈవోపీఆర్డీ కూర్మారావు, పలువురు కార్యదర్శులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ

ప్రజాశక్తి-ఎస్.రాయవరం : మండలంలోని తిమ్మాపురం గ్రామంలో డోర్ టు డోర్ శానిటేషన్ కార్యక్రమాలను డిప్యూటీ ఎంపిడిఒ సత్యనారాయణ గురువారం ఉదయం పర్యవేక్షించారు. అనంతరం గుర్రాజుపేట, రేవుపోలవరం బంగారమ్మపాలెం, పెనుగోల్లు, లింగరాజుపాలెం, వెంకటాపురం, ఉప్పరాపల్లి, గుడివాడ గ్రామాలలో పర్యటించి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల పనితీరును పరిశీలించారు.

రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టరుగా విలియం కేరీ

ప్రజాశక్తి-పాయకరావుపేట : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ ఎస్సీ సెల్ ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరీ రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టరుగా నియమితులయ్యారు. విలియం కేరీ 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. విలియం కేరీని టిడిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ దళిత సంఘాల నాయకులు అభినందించారు. తనను నియమించిన హోం మంత్రి అనితకు విలియం కేరీ కృతజ్ఞతలు తెలిపారు.

రిటైర్డ్, చనిపోయిన ఆశా కార్యకర్తల కుటుంబాలతో ఖాళీలను భర్తీ చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జిల్లాలో 61 మంది రిటైర్ అయిన, మరణించిన ఆశా కార్యకర్తల స్థానాల భర్తీకి ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో ఆ ఈ ఖాళీలను రిటైర్ అయిన, చనిపోయిన ఆశా కార్యకర్తల కుటుంబాలతో భర్తీ చేయాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు గురువారం డీఎంహెచ్ఓకు వినతిపత్రం అందజేశారు. గత 20 సంవత్సరాలుగా పని చేస్తూ రిటైరైన ఆశా కార్యకర్తలు ప్రభుత్వం నుంచి ఎటువంటి పరిహారం పొందలేదని, చనిపోయిన ఆశా కార్యకర్తల కుటుంబాలు రిటైర్ అయిన ఆశా కార్యకర్తల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలు దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం భర్తీ చేస్తున్న 61 ఖాళీలలో ఆశా వర్కర్ల కుటుంబాలతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి. సత్యవతి, అధ్యక్షురాలు కే. శాంతి, కోశాధికారి ఈ. పార్వతి, కార్యదర్శులు కే వరలక్ష్మి, ఎం. సూర్య కళ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవానికి ఏర్పాట్లు

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జిల్లాలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు తెలిపారు. జిల్లా స్థాయి గురుపూజోత్సవ మహోత్సవం అనకాపల్లి గాంధీ నగరం ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో శుక్రవారం జరుగుతుందని చెప్పారు. అనకాపల్లి మండలం కొప్పాక జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం జరిగిన జిల్లా స్థాయి ఉపాధ్యాయ దిన వేడుకల నిర్వహణ కమిటీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధ్యక్షతన సమావేశం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. సమావేశంలో స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల బహూకరణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఇఒ పొన్నాడ అప్పారావు, సహాయ కమిషనర్ శ్రీధర్ రెడ్డి, సత్యనారాయణ, రామలింగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, శాస్త్రి, శ్రీనివాసరావు, రాజు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రమేష్‌కు ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జిల్లా సిసిఎస్‌లో ఎస్సైగా విధులు నిర్వహించిన పిల్లా రమేష్ (2009 బ్యాచ్) ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాని గురువారం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం జిల్లా ఎస్పీ కొత్త హోదాకు తగ్గ స్టార్‌ను అలంకరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నిరోధక చర్యల్లో, కేసుల ఛేదనలో, నేరస్థుల పట్టుబడటంలో రమేష్ కృషి విశేషమైనదని పేర్కొన్నారు. భవిష్యత్తులో రమేష్ మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఎస్పీ ఆకాంక్షించారు.

ఆవఖండంపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి సౌత్1, సౌత్2 కలిపి సుమారు 1100 ఎకరాలు ఆవఖండం భూములకు రియల్ ఎస్టేట్ వ్యాపారుల పుణ్యమా అని దారులు మూసుకుపోయే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని, దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని రైతు సంఘం నాయకుడు సూరిశెట్టి రమణ అప్పారావు, పులి కాలువ డైరెక్టర్లు పిళ్లా కొండయ్య నాయుడు, సూరిశెట్టి ఈశ్వరరావు గురువారం నీటిపారుదల శాఖ ఏఈ రూపకు వినతిపత్రం అందజేశారు. ఆవఖండంలో రైతులు పండించిన వరి ధాన్యం, పశుగ్రాసం ట్రాక్టర్లు ద్వారా గతంలో వచ్చేవని, ఇప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారంతో వెంచర్ వేయటంతో దారులు మూసుకు పోవటంతో ట్రాక్టర్లు తిరగలేని పరిస్థితులు నెలకొంటున్నాయని వాపోయారు. రైతులు శ్రేయస్సు కోసం చర్యలు తీసుకోవాలని కోరారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో అన్న సమారాధన

ప్రజాశక్తి-అనకాపల్లి : వినాయక చవితి పండుగను పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ తుహిన్ సిన్హా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సిబ్బందితో కలిసి అన్నసమారాధనలో పాల్గొని, సిబ్బందికి ఆయన స్వయంగా వడ్డించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, ఏఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏవో సి.హెచ్.తిలక్‌బాబు, ఇన్‌స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యరావు, లక్ష్మి, రమేష్, మన్మధరావు పలువురు పోలీసులు పాల్గొన్నారు.

స్కూల్ ఆటో బోల్తా పడి విద్యార్థి మృతి

- పంది అడ్డురావడంతో ప్రమాదం
- న్యాయం చేయాలంటూ రోడ్డుపై బైఠాయించిన గ్రామస్తులు
- పందులను నివారించాలని పెద్ద పెట్టున నినాదాలు
- డిఎస్‌పి శ్రావణి హామీతో ఆందోళన విరమణ

మెయిన్ రోడ్డుపై బైఠాయించిన ప్రజలు

ఆకాష్ మృతదేహం

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్

అనకాపల్లి మండలంలోని రామాపురం గ్రామంలో పంది అడ్డురావడంతో స్కూల్ పిల్లల ఆటో బోల్తా పడి ఒక విద్యార్థి మృతి చెందారు. దీంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొనగా, 10 గ్రామాల ప్రజలు ఈ విషాదాన్ని తమదిగా భావించి విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని, పందులను నివారించాలని కోరుతూ రోడ్డెక్కి బైఠాయించారు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.....

మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన ఉష్ణఫర్‌కు ఇద్దరు కవల పిల్లలు ఉన్నారు. అబ్బాయి యాలోని ఆకాష్(14), అమ్మాయి అనీషా స్థానిక ఎంఎంఎ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నారు. ఇద్దరూ ఎప్పటిలానే గురువారం ఉదయం స్కూల్‌కి ఆటోలో బయలుదేరారు. కృష్ణాపురం వద్దకు వచ్చేసరికి రోడ్డుకి అడ్డంగా పంది రావడంతో ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గాయపడిన ఆకాష్‌ను వెంటనే స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అనిషా స్వల్ప గాయాలతో బయటపడింది. ఆకాష్ మృతితో ఆ కుటుంబంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో కూడా విషాదం అలుముకుంది. 10 గ్రామాల ప్రజలు రామాపురం చేరుకొని రోడ్డుపై బైఠాయించారు. పందులను నివారించకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. మృతి చెందిన బాలుడి కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ అధికారులు పందుల పెంపకందారుల నుండి నెలవారి మామూళ్లు తీసుకొని వదిలేయడంతో ఊరు మీద పందులు ఎక్కువయ్యాయని ఆరోపించారు. పందులను అరికట్టాలని కోరుతూ ఎన్నిసార్లు కలెక్టరేట్, తహశీల్దారు కార్యాలయాల్లో ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని పేర్కొన్నారు. రోడ్డుపై బైఠాయింపుతో సుమారు 5 కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ నిలిచిపోయింది. సమాచారం అందుకున్న ట్రాఫిక్ సిఐ వెంకటరమణ, ఎస్ఐలు అల్లు వెంకటేశ్వరరావు, సంతోష్ కుమార్, రవి కుమార్, ఇన్‌ఛార్జి తహశీల్దారు, ఎంపిడిఒ ఆశా జ్యోతి సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన కారులతో మాట్లాడి ఆందోళన విరమించాలని కోరారు. అయినా వారు అంగీకరించలేదు. చివరికి సాయంత్రం డిఎస్‌పి శ్రావణి సంఘటనా స్థలానికి వెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ఉత్తమ బోధకులకు అవార్డులు

నాగజ్యోతికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

ప్రజాశక్తి-రోలుగుంట : రోలుగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయురాలు పివిఎం. నాగజ్యోతి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. విద్యా రంగంలో తన సేవలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాగజ్యోతి విద్యార్థులలో ఆంగ్లభాషపై పట్టు పెంపొందించడంతో పాటు, సహపాఠ్య కార్యక్రమాల ద్వారా వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఇప్పటికే అనేక అవార్డులు, ప్రశంసలు అందుకున్న ఆమె ఈసారి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికై ప్రతిష్ఠాత్మక గుర్తింపును పొందారు. ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డును ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అందుకోనున్నారు.

ఉత్తమ అధ్యాపకునిగా చిన్నారావు

వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది ప్రభుత్వం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.చిన్నారావు ఏపి ప్రభుత్వం టీచర్స్ డే సందర్భంగా ప్రకటించిన రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకుని అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా చిన్నారావును కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, గ్రామ పెద్దలు అభినందించారు.

దయా మాధురికి బెస్ట్ మెంటార్ అవార్డు

అనకాపల్లి : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఇండియా సంస్థ దేశం మొత్తం మీద కళాశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు అందించే నేషనల్ టీచర్స్ డే అవార్డు-2025లో భాగంగా దాడి వీరునాయుడు కళాశాలలో వైస్ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్.దయా మాధురిని బెస్ట్ మెంటార్ అవార్డుకు ఎంపిక చేసింది. దయా మాధురి ఉత్తమ ప్రమాణాలతో విద్యార్థులకు మార్గదర్శకం చేస్తున్నందుకుగాను ఈ అవార్డుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ కోరిబిల్లి రమేష్ తెలిపారు. దయా మాధురిని కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

డైట్‌లో సర్వేపల్లి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆయన మనవడు

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా భారతదేశ మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మనవడు సుదీక్ష గ్రూప్ సిఎండి డాక్టర్ సుబ్రహ్మణ్యం శర్మ హాజరయ్యారు. డైట్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, డాక్టర్ సుబ్రహ్మణ్యం శర్మతో కలిసి సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం శర్మ మాట్లాడుతూ తన జీవితంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, వివి.గిరి ప్రభావం గురించి తెలియజేశారు. వారు తమ కుటుంబాలకు మాత్రమే కాకుండా, దేశానికే గర్వకారణంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠరావు, వివిధ విభాగాధిపతులు, బోధన సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

అనకాపల్లి : మండలంలోని మామిడిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులు దిగువ తరగతులకు పాఠాలు బోధించి, ఉపాధ్యాయుల పాత్రను పోషించారు. అనంతరం 32 మంది ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీధర్, ఉపాధ్యాయులు బాబు, గొంది చిన్నబ్బాయ్, వసంతరావు, సుబ్రహ్మణ్యం, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాయకరావుపేట : ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి మెరుగైన సమాజ నిర్మాణానికి తోడ్పాటును అందించాలని శ్రీప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయప్రకాష్ పిలుపునిచ్చారు. శ్రీప్రకాష్ విద్యా సంస్థల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి గురుపూజోత్సవ వేడుకలను విజయ ప్రకాష్ ప్రారంభించారు. ఉపాధ్యాయులకు వివిధ కార్యక్రమాలు, తల్లిదండ్రులు-ఉపాధ్యాయ భాగస్వామ్యంపై చర్చావేదిక నిర్వహించారు. ఆటల పోటీలు, నృత్య, నాటక, బృందగాన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో విద్యా సంస్థల ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కశింకోట : కశింకోట సెయింట్ జాన్స్ పాఠశాలలో గురుపూజోత్సవం నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ బత్తుల నోబుల్ కుమార్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ బత్తుల అనురాధ, ప్రిన్సిపల్ రూపానంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నక్కపల్లి : మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో హెచ్ఎం. ఎస్.జయశ్రీ ఆధ్వర్యంలో గురువారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. హెచ్ఎం జయశ్రీ, పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు ఏవిఎల్ఎన్ కుమారిలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్ఎవిఎస్ ఆచార్యులు, ఎస్.పాల్గుణరావు పద్మావతి, రమేష్ బాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు. మండలం గొడిచర్ల ఉన్నత పాఠశాల నందు గురుపూజ దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయులు సత్య కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉపాధ్యాయులు ఎన్ ఆదినారాయణ, షేక్ యాస్మిన్, నాగార్జునలను సత్కరించారు.

శ్రీప్రకాష్‌లో సర్వేపల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న విజయప్రకాష్

తగరపువలస : ఉపాధ్యాయులు సమాజ మార్గదర్శకులని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి శ్రీవాణి అన్నారు. గురవారం కళాశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఉపాధ్యాయులను గౌరవించాలని, క్రమశిక్షణ తో మెలగాలని విద్యార్థులకు సూచించారు.అధ్యాపకులు బి సీతన్నాయుడు మాట్లడుతూ, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి అనిర్వచనీయమన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలుఆకట్టుకున్నాయి.

పద్మనాభం : మండలంలోని రెడ్డిపల్లి శాంతి నికేతన్ ప్రాంగణంలోని వశిష్ఠ పాఠశాలలో గురువారం స్కూల్ నిర్వాహకులు రామకృష్ణ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించారు. సర్వేపల్లి చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు పలుఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. గురువులకు విద్యార్థులంతా పాదాభివందనాలు చేసి ఆశీస్సులు పొందారు.

రెడ్డిపల్లి వశిష్ఠ విద్యాలయంలో గురువులను సత్కరిస్తున్న దృశ్యం

యూరియా కోసం పడిగాపులు

మాడుగులలో యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడిన అన్నదాతలు

ప్రజాశక్తి -మాడుగుల:ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న యూరియా కోసం పడరాని పాట్లు అన్నదాతలు పడుతున్నారు. మాడుగుల గ్రామంలో గురువారం పిఏసిఎస్ కేంద్రంలో యూరియా విక్రయిస్తున్నారన్న విషయాన్ని తెలుసుకున్న అన్నదాతలు గంటల తరబడి క్యూలైన్లో బారులు తీరారు. పిఏసిఎస్ సిబ్బంది ఒక్కొక్క రైతుకు ఒక్క యూరియా కట్ట మాత్రమే ఇవ్వడం జరుగుతుందని, ఆధార్, 1బి తప్పనిసరిగా తీసుకురావాలని చెప్పడంతో క్యూ లైన్ లో ఉన్న రైతన్నలు వాటి కోసం పరుగులు తీశారు. దీంతో క్యూ లైన్‌లో కాసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న మండల ప్రత్యేక అధికారి శివప్రసాద్, వ్యవసాయ అధికారి అనసూయ,తహసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో కొంకి అప్పారావు, ఎస్సై జి నారాయణరావు పి ఎ సి ఎస్ వద్దకు చేరుకొని రైతులకు నచ్చజెప్పి ప్రతి ఒక్కరికి యూరియా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 233యూరియా (10టన్నులు) కట్టలు, రావడంతో ఎక్కడ యూరియా బస్తా దొరకదేమో అన్న ఆందోళనలో రైతన్నలు సిప్పులు రాయించుకుని గంటల తరబడి వేచి యూరియా దస్తా తీసుకువెళ్లారు. మునిపెన్నడు యూరియా కోసం ఇంత అవస్థపడిన దాఖలాలు లేవని ప్రభుత్వం అధికారులు నిర్లక్ష్యం వలనే యూరియా కోసం ఇన్ని పాట్లు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మండల ప్రత్యేక అధికారి శివప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ.. రానున్న 15 రోజుల్లో మరింత యూరియా పిఎసిఎస్లు, ఆర్ బికె,ప్రైవేట్ డీలర్ల వద్దకు వచ్చే అవకాశం ఉందని, యూరియా కోసం రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని చెబుతున్నారు.

దేవరాపల్లి : మండలంలోని కలిగొట్ల సొసైటీ పరిధిలోని కలిగొట్ల, తిమరాం, బోయలకింతాడ, మామిడిపల్లి గ్రామాల రైతులు ఎరువుల కోసం పడరాని పాట్లు పడుతున్నారు. ఈ నాలుగు గ్రామాల్లో కలిపి సుమారు నాలుగు వేలమంది రైతులు ఉండగా, అందుకు తగ్గట్టుగా ఎరువులు సరఫరా కాకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. తిమరాంలో 20 బస్తాలు, కలిగొట్లలో 100, బోయలకింతాడలో 40, మామిడిపల్లిలో 40 ఎరువుల బస్తాలు మాత్రమే పంపిణీ చేశారు. వేలాది మంది రైతులు ఉండగా కేవలం 200 బస్తాలు ఎక్కడ సరిపోతాయని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఎరువుల కోసం గంటల తరబడి లైన్లలో నిలబడ్డా ఫలితం లేకపోతోందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేకపోతే వ్యవసాయ సీజన్ పూర్తిగా దెబ్బతింటుందని వారు ఆందోళన చెందుతున్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ సీతారామరాజు

చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి -నక్కపల్లి:తడి పొడి చెత్త సేకరణ పై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి, చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో డి సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు అన్నారు. నక్కపల్లి లోకల్ ట్రైనింగ్ సెంటర్‌లో గురువారం పాయకరావుపేట నియోజకవర్గం పలు మండలాల నుండి వచ్చిన సిఆర్‌పిలకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఒక్కొక్క సిఆర్‌పి 1000 ఇండ్ల నుండి తడి పొడి చెత్త సేకరించు విధానంపై అవగాహన కల్పించారు. శిక్షణ పొందిన సి.ఆర్.పిలు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, పంచాయతీ కార్యదర్శులు రాజశేఖర్, శ్రీనివాస్, చిన్నంనాయుడు, నరసింగరావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

తనిఖీ చేపడుతున్న టిటిడి అధికారులు

వెంకన్న ఆలయంలో ఆభరణాల తనిఖీ

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలో ఉపమాక వెంకన్న ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఇన్వెంటరీ అధికారులు 2 రోజుల పాటు నిర్వహించిన బంగారం, వజ్రవైఢూర్యాలు, వెండి ఆభరణాలకు సంబంధించి నిర్వహించిన వార్షిక తనిఖీల్లో స్వామివారి ఆభరణాలు సరిగ్గా ఉన్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు గురువారం తెలియచేసారు.ప్రతి సంవత్సరం తితి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ తనిఖీలలో భాగంగా బుధవారం ఉదయం దేవాలయంలో అర్చక బృందం ఆధీనంలో ఉన్నటువంటి బంగారు, వెండి ఆభరణములకు సంబంధించిన సదాసమర్పణ వస్తువులను తనిఖీ చెయ్యడం జరిగిందని చెప్పారు.

గృహ నిర్మాణాల బిల్లులు చెల్లించాలి

సిపిఎం ఆధ్వర్యాన నిరసన

ఆందోళన చేపడుతున్న నాయకులు, గిరిజనులు

ప్రజాశక్తి-రోలుగుంట:గృహ నిర్మాణాల బిల్లులు చెల్లించాలని సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం రోలుగుంట మండలం అర్ల పంచాయతీ పెదగరువు, పిత్రిగెడ్డ ఆదివాసీ గిరిజనులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే.గోవిందరావు మాట్లాడుతూ, ఈ గ్రామాల్లో పది మంది ఆదివాసీ గిరిజనులకు 2022 సంవత్సరంలో జగనన్న కాలనీ ఇళ్ల మంజూర య్యాయని, రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ప్రస్తుత ప్రభుత్వం రోడ్డు నిర్మాణం చేపడుతుందన్నారు. గతంలో ఇళ్ల బేస్మెంట్ లెవెల్‌కి రూ.70వేలు ఇచ్చేవారని, ఉపాధి పథకం ద్వారా 28 రోజులు పని దినాలుగా 8054 ఉపాధి పని వేతనం ఇవ్వాల్సి ఉందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం బెస్మెంట్‌కి 52వేలు మాత్రమే ఇస్తుందన్నారు. మరో 2వేలు సన్ సైడ్ లెవెల్‌కి వేస్తామని చెబుతున్నారన్నారు. అప్పులు చేసి గిరిజనులు బేస్మెంట్ నిర్మించుకున్నారని, కావున తక్షణమే ప్రభుత్వం బేస్మెంట్ కింద రూ.70వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రారంభిస్తున్న ఎస్ఐ

సిసి కెమెరాల ఏర్పాటు

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని లింగంపేట కూడలిలో గ్రామస్థుల సహకారంతో రెండు సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు గురువారం కృష్ణదేవిపేట ఎస్సై తారకేశ్వరరావు ఈ సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు సీసి కెమెరాలు ఎంతో దోహదపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ పరవాడ అప్పలనాయుడు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు మరిశా వెంకటరమణ, జనసేన మండల ప్రధాన కార్యదర్శి సలాదుల ప్రసాద్ బాబు, కొరుప్రోలు దొరబాబు, ఎం.నరసింగరావు, వైసిపి మాజీ యూత్ అధ్యక్షులు పరవాడ కవిలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్పీకర్ అయ్యన్న జన్మదిన వేడుకలు

రక్తదాన దాతకు పండ్లను ఇస్తున్న అయ్యన్న

ప్రజాశక్తి- నర్సీపట్నం: సభాపతి అయ్యన్న జన్మదిన వేడుకలు గురువారం ఆయన గృహంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు అధికారులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయనకి శుభాకాంక్షలు తెలియజేశారు,

నర్సీపట్నంటౌన్:స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు జన్మదిన వేడుకలు సందర్భంగా స్థానికమార్కెట్ యార్డు, ఏరియా ఆసుపత్రిలోనూ రక్తదాన శిబిరాలను ప్రారంభించారు. నర్సీపట్నం స్పీకర్ నివాసంలో గురువారం ఉదయం నిర్వహించారు. మెగా రక్తదాన శిబిరాలను స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. రక్తదానం చేసిన వారికి అభినందనలు తెలుపుతూ వారితో ఫోటోలు దిగారు. అనంతరం నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మీడియాతో

పలుచోట్ల మెగా రక్తదాన శిబిరాలు

మాట్లాడిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు తన పుట్టినరోజు సందర్భంగా నర్సీపట్నంలో మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ విశాఖపట్నం, నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్, ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్ వారు శిబిరాలను ఏర్పాటు చేశారని తెలిపారు. బొడ్డేపల్లి మార్కెట్ యార్డు వద్ద రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారు కూడా శిబిరం ఏర్పాటు చేసినట్టు వివరించారు. ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ సహకారంతో నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రి అభివద్ధికి రూ.47 లక్షలు, రూరల్, మండలాల అభివీద్ధికి రూ.72.50 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్‌కు సెంట్రల్ ఆక్సిజన్ పైపులైన్లు, ఇతర మరమ్మత్తులు చేపడుతున్నామని స్పష్టంచేశారు.

అయ్యన్నకు ఎమ్మెల్యే రాజు శుభాకాంక్షలు

చోడవరం:శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు జన్మదిన సందర్భంగా చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు విశాఖ ఎయిర్ పోర్ట్‌లో కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, శివాలయం కమిటీ చైర్మన్ గూనూరు సురేష్, రొంగలి రమణ పాల్గొన్నారు.

గొలుగొండ:అయ్యన్నపాత్రుడు జన్మదినం సందర్భంగా నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి గొలుగొండ టీడీపీ మండల అధ్యక్షులు చిటికెల తారకవేణుగోపాల్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లి రక్తదానం చేశారు. కృష్ణదేవిపేట, సిహెచ్.నాగాపురం, ఏఎల్.పురం, లింగంపేట, చోద్యం, గాదంపాలెం, కొత్తమల్లంపేట, అమ్మపేట, గొలుగొండ, జోగంపేట, పాతమల్లంపేట, పప్పుశెట్టిపాలెం, కంఠారం, ఎర్రవరం, చీడిగుమ్మల, గుండుపాల, కె.ఎల్లవరం, కసిమి, పుత్తడిగైరంపేట, పాకలపాడు, రావణాపల్లి, ఏటిగైరంపేట, చిన్నయ్యపాలెం నుంచి 283మంది రక్తదానం చేసినట్లు వేణుగోపాల్ తెలిపారు.

రక్తదానం చేసిన చోద్యం సర్పంచ్ గోపాలకృష్ణ

కేక్ కట్ చేస్తున్న రైతులు

రిలే దీక్షా శిబిరంలో అయ్యన్న జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: క్వారీని రద్దు చేయాలని మాకవరపాలెం మండలం జి.కోడూరు గ్రామ రైతులు నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద చేపట్టిన రిలే దీక్ష గురువారం 44 రోజుకు చేరింది. స్పీకర్ అయ్యన్న తమ సమస్యలను 44 రోజులుగా పట్టించుకోకపోవడంపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ భూములు నాశనం అవుతుంటే పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయ్యన్న జన్మదిన సందర్భంగా రైతులు నిరాహార దీక్ష స్థలంలో కేక్ కట్ చేసి, తమ సమస్యలను పరిష్కరించాలని అయ్యన్నను కోరారు. ఈ జన్మదిన వేళ అయ్యన్న గారు మా గోడు విని, క్వారీ అనుమతులను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, దేముడు, లోవరాజు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

నేడు ఉపాధ్యాయ దినోత్సవం

-ఎయు కీర్తిని ఇనుమడింపజేసిన మార్గదర్శి సర్వేపల్లి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గుర్తుకు వచ్చే ప్రతి సందర్భంలో భారతీయులు అందరూ స్మరించే నామం ఒక్కటే, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ప్రతి ఏటా సెప్టెంబర్ 5వ తేదీన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నాం. గొప్ప ఉపాధ్యాయునిగా ప్రసిద్ధి చెందిన ఆయన పలు విశ్వవిద్యాలయాల్లో తత్వశాస్త్ర ఆచార్యులుగా పనిచేశారు. ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వ్యవహరించారు. తరగతి గదిలో ఆయన బోధిస్తున్నప్పుడు ఆ తరగతి విద్యార్థులతోపాటు ఇతర తరగతుల విద్యార్థులు సైతం వచ్చి పాఠాలు వినేవారు. తర్వాత కాలంలో సోవియట్ యూనియన్‌లో భారత్ రాయబారిగా, రెండుసార్లు ఉప రాష్ట్రపతిగా, 1962-67లో రాష్ట్రపతిగా వ్యవహరించారు. ఉన్నత పదవులను అలంకరించినా ఉపాధ్యాయుడిగానే ఆయన ఎక్కువ ప్రసిద్ధి చెందారు. 1930 విశాఖ కేంద్రంగా ఆంధ్ర యూనివర్సిటీ ఏర్పాటైంది. అంతకుముందు 1926 నుండి గుంటూరు నగరంలో ఆంధ్ర యూనివర్సిటీ ఉండేది. ఆంధ్ర యూనివర్సిటీకి మొట్టమొదటి వైస్ ఛాన్సలర్‌గా కట్టమంచి రామలింగారెడ్డి వ్యవహరించారు. 1926-30 వరకు ఆయన విసిగా ఉన్నారు. సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్న నాయకులను అరెస్టు చేసినందుకు నిరసన తెలియజేస్తూ కట్టమంచి రామలింగారెడ్డి వైస్ ఛాన్సలర్ పదవికి రాజీనామా చేశారు. 1931 మే 1న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వైస్ ఛాన్సలర్ చేరారు. ఆ రోజులలో వైస్ ఛాన్సలర్ పదవికి ఎన్నికలు జరిగేవి. సెనేట్ మెంబర్లు వైస్ ఛాన్సలర్‌ను ఎన్నుకునేవారు. అదే పద్ధతి స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా కొన్నాళ్ల వరకు ఉంది. వైస్ ఛాన్సలర్‌గా రాకపూర్వం రాధాకృష్ణన్ కలకత్తా యూనివర్సిటీలో ఫిలాసఫీ ఆచార్యునిగా ఉండేవారు. 1932లో ఆయన నేతృత్వంలో ఆంధ్రా యూనివర్సిటీలో ఫిలాసఫీ శాఖ ప్రారంభించి, దానికి ఆయనే ఆచార్యునిగా ఉండేవారు. భారతదేశంలో మేధావులుగా ప్రసిద్ధి చెందిన హుమయూన్ కబీర్, హీరేన్ ముఖర్జీ, ఎమ్‌డి చావ్లా, సూరి భగవంతం, రాధాకృష్ణన్ విసిగా ఉన్న కాలంలో వివిధ శాఖలలో పనిచేశారు. 1936 మేలో రాధాకృష్ణన్ తన పదవికి రాజీనామా చేసి ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో 'కంపేరిటివ్ రెలిజియన్స్' ప్రొఫెసర్‌గా చేరారు. ఆ తర్వాత కట్టమంచి రామలింగారెడ్డి రెండవసారి వైస్ ఛాన్సలర్‌గా ఎన్నికై 1936 మే నుండి 1949 డిసెంబర్ వరకు ఉన్నారు. ఇది ఎయుతో రాధాకృష్ణన్‌కు ఉన్న అనుబంధం.

ఆయనను స్ఫూర్తిగా తీసుకొని గురువులను గౌరవించుకుంటున్నాం. దేశాన్ని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని నమ్మిన రాధాకృష్ణన్ గొప్ప తత్వవేత్త. భావితరానికి పునాదివేసే భవిత శిల్పులు ఉపాధ్యాయులని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారని నమ్మిన మహనీయుడు. వ్యక్తిత్వ వికాసంతో బాలలలో మానవతా విలువలను పెంపొందించడంలో, వారిని భావి భారత పౌరులుగా తీర్చి దిద్దడంలో కీలకంగా ఉన్న గురువులకు మన సమాజం ప్రత్యేక స్థానం కల్పించింది. విద్యార్థుల జీవితాల్లో జ్ఞాన జ్యోతులను వెలిగించే గురువులను సన్మానించుకోవడం మన కర్తవ్యం. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగడంలో కీలక పాత్ర పోషిస్తారు. భారతరత్న సర్వేపల్లి రాధాకష్ణన్ స్వతంత్ర భారతదేశానికి మొట్టమొదటి ఉపరాష్ట్రపతి. రెండవ రాష్ట్రపతి. మద్రాస్ రెసిడెన్సిలోని తిరుత్తణిలో 1888 సెప్టెంబర్ 5న జన్మించారు. నాలుగు దశాబ్దాల పాటు ఆయన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థుల మధ్యనే గడిపారు. ఎదుటివారికి బోధించడం వల్ల తన విజ్ఞానం కూడా వృద్ధి చెందుతుందని మనసా వాచా కర్మనా నమ్మి, ఆచరించిన వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి. కష్టతరమైన అంశాన్ని కూడా విద్యార్థులకు అతి సులభంగా బోధించేవారాయన. ఉపాధ్యాయుని బాధ్యత ఎప్పుడూ గురుతరమైనదే. అలాంటి బోధనావృత్తికి తలమానికంగా నిలిచి, దేశ ప్రజల మన్ననలను అందుకుంటున్న మహోన్నత శిఖరం సర్వేపల్లి.

నేడు 90 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు

మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతి సందర్భంగా ఎయు అంబేద్కర్ అసెంబ్లీ హాలులో జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి, స్థానిక ఎమ్మెల్యే, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికార ప్రముఖులు భాగస్వామ్యం అవుతారని తెలిపారు. జిల్లాలో ఉత్తమ సేవలందించిన 90 మంది ఉపాధ్యాయులకు సత్కారం, అవార్డుల ప్రదానోత్సవం ఉంటుందని తెలిపారు.

ఉపాధ్యాయ మిత్రులందరికీ
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
HM & Staff
Mandal Parshath
Model Primary School
Gambheeram

ఉపాధ్యాయ మిత్రులందరికీ
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
VISWABHARATHI
VIDYA NILAYAM & ACADEMY
Sainik, Navodaya, RMS, RIMC, Coaching Centre.
Recognised by Govt.of Andhrapradesh
Gayathri Engineering College Road,
Near Canara Bank, Kommadi, Visakhapatnam - 48
E-mail : viswabharathi231@gmail.com
Cell : 8500960231, 8331880231

ఉపాధ్యాయ మిత్రులందరికీ
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఎల్.కొండాజీ
ప్రధానోపాధ్యాయులు
కల్లివానిపాలెం
ఆనందపురం మండలం, విశాఖపట్నం జిల్లా.

ఉపాధ్యాయ మిత్రులందరికీ
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఎస్.బి.విజయ్‌కుమార్
MPPS, RGKC

ఉపాధ్యాయ మిత్రులందరికీ
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
జి.నారాయణరావు
రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు
జిల్లా పరిషత్ హైస్కూల్
బక్కన్నపాలెం, విశాఖపట్నం

ఉపాధ్యాయ మిత్రులందరికీ
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
డి.గోపినాథ్
పి.ఆర్.టి.యు. జిల్లా అధ్యక్షులు, నర్సీపట్నం
నర్సీపట్నం మండలం, అనకాపల్లి జిల్లా.

ఉపాధ్యాయ మిత్రులందరికీ
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఎ.పి.రెసిడెన్షియల్ స్కూల్
పెదబొడ్డేపల్లి
నర్సీపట్నం మండలం, అనకాపల్లి జిల్లా.

ఉపాధ్యాయ మిత్రులందరికీ
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
GTWTM Boys Hostel ST2
నర్సీపట్నం
GTW Girls Hostel -1
నర్సీపట్నం
SW BOYS HOSTEL
నర్సీపట్నం
BC GIRLS HOSTEL
నర్సీపట్నం
బాలసదనం
బి.సి.కాలనీ, నర్సీపట్నం
నర్సీపట్నం మండలం, అనకాపల్లి జిల్లా.

తోటి ఉపాధ్యాయులకు,
తోటి సిబ్బందికి, మిత్రులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు

G.Gangadharudu
Head Master,
APTF President, Anandapuram

K.Aruna Devi
Secondary Grade
Teacher
MPP SCHOOL
Garipeta, Anadapuram Mandal

ఉపాధ్యాయ మిత్రులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
విద్యాశాఖ ఉన్నతాధికారులకు, తోటి ఉపాధ్యాయులకు, తోటి సిబ్బందికి
మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఉపాధ్యాయదినోత్సవ శుభాకాంక్షలు
ZPHS School గిడుతూరు మరియు సిబ్బంది
ZPHS School మాకవరపాలెం మరియు సిబ్బంది
ZPHS School బూరుగుపాలెం మరియు సిబ్బంది
ZPHS School జి.కోడూరు మరియు సిబ్బంది
ZPHS School వజ్రగడ మరియు సిబ్బంది
MPP School మల్లవరం మరియు సిబ్బంది
MPP School లచ్చన్నపాలెం మరియు సిబ్బంది
MPP School కొండల అగ్రహారం మరియు సిబ్బంది
MPP School బయ్యవరం మరియు సిబ్బంది
MPP School ఎన్.జి.ఆర్.పి.అగ్రహారం మరియు సిబ్బంది
MPP School పి.పి.అగ్రహారం మరియు సిబ్బంది
MPP School గిడుతూరు మరియు సిబ్బంది
MPP School జంగాలపల్లి మరియు సిబ్బంది
MPP School బి.ఎస్.పేట మరియు సిబ్బంది
MPP School నారాయణరాజుపేట మరియు సిబ్బంది
MPP School మాకవరపాలెం మరియు సిబ్బంది
MPUP School పైడిపాల మరియు సిబ్బంది
MPUP School పాపయ్యపాలెం మరియు సిబ్బంది
MPUP School బుచ్చన్నపాలెం మరియు సిబ్బంది
MPUP School తూటిపాల మరియు సిబ్బంది
MPUP School జి.నగరం మరియు సిబ్బంది
MPP School జి.కోడూరు మరియు సిబ్బంది
MPP School రాచపల్లి మరియు సిబ్బంది
MPP School జెడ్.గంగవరం మరియు సిబ్బంది
MPP School శెట్టిపాలెం మరియు సిబ్బంది
MPP School దుంగలవానిపాలెం మరియు సిబ్బంది
MPP School భీమబోయినపాలెం మరియు సిబ్బంది
MPP School యరకన్నపాలెం మరియు సిబ్బంది
MPUP School వెంకటాపురం మరియు సిబ్బంది
MPP School కొత్తపాలెం మరియు సిబ్బంది
MPP School తామరం-2 మరియు సిబ్బంది
MPP School రామన్నపాలెం మరియు సిబ్బంది
MPP School వెంకియ్యపాలెం మరియు సిబ్బంది
MPP School చిన రాచపల్లి మరియు సిబ్బంది
MPP School తామరం-1 మరియు సిబ్బంది
MPP School మల్లవరం మరియు సిబ్బంది
MPP School దాలింపేట మరియు సిబ్బంది
MPP School జి.గంగవరం మరియు సిబ్బంది
MPP School సీతన్నఅగ్రహారం మరియు సిబ్బంది
MPP School చంద్రయ్యపాలెం మరియు సిబ్బంది
MPP School తమ్మయ్యపాలెం మరియు సిబ్బంది
MPP School వజ్రగడ మరియు సిబ్బంది
MPP School నగరం మరియు సిబ్బంది
మాకవరపాలెం మండలం, అనకాపల్లి జిల్లా.